# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో సమీకృత కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

16లో...

## భగ్గుమంటున్న నిత్యావసర వస్తువుల ధరలు

- బంగారమైన సన్న బియ్యం
- పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు
- సామాన్యులపై మోయలేని భారం
- ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలంటున్న జనం
- వణికిస్తున్న వంట నూనెల ధరలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రోజురోజుకు ఒకవైపు నిత్యవసర వస్తువులు, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పాలకులు ధరలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. సామాన్యులకు నిత్యవసర, కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. నిత్యము కూలి పని చేసుకుని పదోతరగతి సంపాదించుకునే సామాన్యులు పై భారం పడుతుంది. కూలి పని చేసి రోజు 500 రూపాయలు సంపాదించుకున్నప్పటికి పరికెడు సరుకులు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో వారి జవన విధాన పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. గత వారం పది రోజుల్లో ఒకసారిగా ధరలు పెరగడంతో ప్రజలు అయోమయం చెందుతున్నారు.





2 లో..




2 లో..

### బతుకమ్మ చీరలను సిరిసిల్ల నేతన్నలకు

## అర్డర్లు ఇవ్వాలి

- నేత కార్మికులకు కడుపు నింపిన దేవుడు కేసిఆర్
- త్రిపురలా చేయాలనుకున్నాం
- రేషన్ షాపులపై హైకోర్టుకు వెళ్తాం
- రైతు భరోసాకు దిక్కు లేదు
- అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: బతుకమ్మ చీరల అర్డర్లు సిరిసిల్ల నేత కార్మికులకు అందించాలని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ బతుకమ్మ చీరలపై అసెంబ్లీలో మాట్లాడే ప్రయత్నం చేసినా పట్టించుకోని ప్రభుత్వం అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక చావులు చూశాం అని మా ప్రభుత్వం వచ్చాక నేత కార్మికుల ఆకలి చావులు ఆగాలని బతుకమ్మ చీరల అర్డర్ల సిరిసిల్ల నేత కార్మికులకు అందించడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గోడలపై అకలి చావులు రాతలు చూసి చలించి కేసిఆర్ 50 లక్షలు విరాళాలు సేకరించి సిరిసిల్లకు అందించడం జరిగిందని గుర్తు చేశారు.

### పాఠశాలలో విద్యార్థులకు

## మెరుగైన విద్య అందించాలి

**ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

2లో...

### దేశ సంస్కృతి సాంప్రదాయాలను

## యువత కాపాడాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి యువతను కోరారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి యవజన ఉత్సవాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి గారు హాజరై మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.



2 లో..

# బతుకమ్మ చీరాలను సిరిసిల్ల నేతన్న లకు అర్డుర్లు ఇవ్వాలి

మొదటి పేజి తరువాయి...

బతుకమ్మ పండుగ త్వరలో ప్రారంభం కానున్న అడ బిడ్డల కు బతుకమ్మ చీరాలు అందించడం లేదని అన్నారు. కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు.నేత కార్మికులకు 6వేల జీతం వచ్చేది దాని డబుల్ చేసే అలోచనతో బతుకమ్మ చీరాల పథకం తీసుకవచ్చాం అని అన్నారు. నేత కార్మికులకు 3312 కోట్ల అర్డర్‌లు ఇచ్చింది కేసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. సిరిసిల్లను త్రిరురలాగా చేయాలనే ఇక్కడి యజమానులను నాయకులను త్రిపుర వెళ్లి చూడడం జరిగిందని అన్నారు. నామీద కోపంతో నియోజకవర్గ నేతన్నలకు ప్రభుత్వ అర్డుర్లు ఇవ్వడం లేదని అన్నారు. బతుకమ్మ చీరలపై అవినీతి జరిగిందని అరోపణ చేశారు. అవీనితిని బయటకు తీశారా అని అన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎదో మాటాలు చెప్పి పబ్బం గడుపుతుందని అన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ అర్డర్ ఇస్తా అని అన్న మీరు ఎన్ని కొట్ల రుపాయల అర్డర్ ఇస్తారు అని అడిగారు. గతంలో మాప్రభుత్వం 3312 కోట్లు ఇస్తే 2వందల కోట్లు ఒక్క శాతం బకాయి పెట్టడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వంలో రేషన్ దుకాణాలు మహిళ సంఘాలకు ఇస్తే మీరు మీ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అమ్ముకోవడం జరిగిందని అన్నారు. పది సంవత్సరంలో అధికారంలో ఉన్న మేము ఇలా చేయలేదని అన్నారు. అధికారలు తపు చేస్తే పలితం ఎలా ఉంటుందో ప్రక్క అంద్రప్రదేశ్‌లో ఎం జరిగిందో అదే విధంగా జరుగుతుందని అన్నారు.రేషన్ షాపుల పై హైకోర్టు వెళ్తుతం అని అన్నారు. అధికారులు తప్పు తెలుసుకొని సమీక్షించుకొని రేషన్ షాపులను రద్దు చేయాలని అన్నారు. కళ్ళు నెత్తికెక్కి మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు



పెట్టుకొండి మాప్రభుత్వం వచ్చిక వడ్డితో సహా చెల్లించడం జరుగుతుందని హెచ్చరించారు.రైతు భరోసా, రుణమాపి, ఎక్కడ చేశారని అన్నారు వానకాలం పోతున్న రైతు భరోసా ఎక్కడ అని రైతులు సెల్పితో సోషల్ మీడియాలో సిఎంకు గుర్తు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో లక్ష 60వేల ఉద్యోగాలు ఇచ్చాం అని అన్నారు. 65వేల కోట్లతో ఫార్మ సిటి కోసం 14 వందల ఎకరాలు భూసేకరణ ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ చేసి వేల కోట్లు రుపాయల దండుకోవాలని చూస్తుందని అన్నారు. అక్రమ నిర్మాణలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. సిఎం అన్నకు ఒక న్యాయం పేద ప్రజలకు మరోక న్యాయం హైడ్ర చేస్తుందని అన్నారు. హైడ్రా బాధితులకు మొము అండగా ఉంటాం అని అన్నారు. న్యాయ పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య, మాజి జడ్పి ఛైర్‌పర్సన్ న్యాలకోండ పాల్గోన్నారు.

## భూమి కోసం భుక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం రూరల్ గ్రామమైన చల్‌గల్ గ్రామ రజక యువత ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకొని ఆమె ఆశయాలను బ్రతికిద్దామని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎల్ల గంగనర్సు,మాజీ ఉపసర్పంచ్ నలువాల తిరుపతి,రజక యువత అధ్యక్షుడు బొల్లారపు భూమేష్,ఉపాద్యాక్షుడు బొల్లారపు గంగన్న,రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# భగ్గుమంటున్న నిత్యావసర వస్తువుల ధరలు

మొదటి పేజి తరువాయి...

మధ్యతరగతి ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వచ్చే నెలలో దరసరా పండుగ తర్వాత దీపావళి పండుగలు రానున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు నింగి నంటడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరుగుతున్నప్పటికి బ్లాక్ మార్కెంటిగ్ను నియంత్రించడంలో సామాన్యులకు తక్కువ ధరకు సరుకులు అందించడంలో ప్రభుత్వము దృష్టి పెట్టకపోవడం అన్యాయం అంటున్నారు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించిన తరుణంలో ధరల పెరుగుదల వారిని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుంది. లీటర్ సన్‌ఫ్లవర్ నూనె 105 రూపాయలు ధర పలకగా ప్రస్తుము 125 రూపాయలకు చేరింది. ఒకసారిగా 20 నుండి 30% మేరకు ధరలు పెరగడతో సామాన్యులు ఆలోచనలో పడ్డారు. ఫైన్‌రకం బియ్యం కిలో 70 రూపాయలు ధర పలుకుతుంది. ముందు ముందు మరింత ధర పెరుగుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టమాటా కిలో 60 రూపాయలకు చేరింది. ఉల్లి కూడా అందే బాటలో ఉందది. సన్నబియ్యం మరింత ప్రియమైంది. పప్పుల ధరలు పెరిగినట్లుగానే సన్నబియ్యం ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. సన్న రకాల ధాన్యాన్ని క్వింటాలుకు రూ. 2,500 నుండి రూ. 3,000 లకే రైతుల నుండి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ ఉండటంతో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. బియ్యం మార్కెట్ పై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. శనగపప్పు కిలో 85 రూపాయలు ధర పలకగా ప్రస్తుతం 110 రూపాయలకు చేరింది. మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వంటనూనెలపై దిగుమతి సుంకం 20 శాతం మేరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దు తిరుగుడు, సోయాబీన్, రిఫైండ్ పామాయిల్, వేరుశనగ నూనెలపై దిగుమతి సుంకం 12.5% నుంచి 32.5%కు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో ప్రకటన చేసింది. ఆ తర్వాత వెంటనే నూనెల ధరలు 20% మేరకు ఒక్కసారిగా పెరిగాయి. వేరుశనగనూనె 170 రూపాయలకు చేరింది. స్టాక్ ఉన్న సరుకులపై కూడా పెరిగిన రేట్లు అమలు చేస్తున్నారు. దీంతో ప్రజలపై మరింత భారం పడుతుంది. విజయ వంట నూనె ధరలు కూడా బాగా పెరిగాయి. స్టాక్ ఉన్న వస్తువులను పాత ధరలకే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వము సూచించినప్పటికీ వ్యాపారస్తులు అమలు చేయకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ధరలు దసరా పండుగ నాటికి మరింత పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈ నెలలో భారీ వర్షాలు కురవడం వరదలు రావడంతో ఉల్లి, వెల్లుల్లి ధరలు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో వెల్లుల్లి కిలో 350 రూపాయలు ధర పలుకుతుండగా, ఉల్లికిలో 60 రూపాయలకు చేరింది. వరదలు, వర్షాలనే పద్యంలో వీటి ధరలు పెంచక తప్పలేదు. వెల్లుల్లి మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 30 నుంచి 40% వరకు దిగుమతి చేసుకుంటున్నారు. అంతేకాకుండా వెల్లుల్లి రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌రాష్ట్రాల్లో కూడా పండిస్తారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఆయా రాష్ట్రాల్లో దిగుబడి తగ్గింది. దీంతో వెల్లుల్లి రేటు భారీగా పెరిగింది. మున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఉల్లి కూడా 60 రూపాయల నుంచి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. కందిపప్పు కిలో 150 నుంచి 180 రూపాయలకు పెరిగింది. పెసరపప్పు కిలో 130 నుంచి 150 రూపాయలకు చేరింది. కూరగాయల విషయానికొస్తే పచ్చిమిర్చి కిలో 120 రూపాయలకు ధర చేరింది. క్యాలిప్లవర్ కిలో 150 రూపాయలు ధర పలుకుతుంది. టమాట, బీరకాయ, దోసకాయ, పొట్లకాయ, బెండకాయ, వంకాయ కూరగాయలు కిలో ధర 60 రూపాయలు పలుకుతుంది. చిక్కుడు బీన్స్ కిలో 120 రూపాయలకు చేరింది. ధరలు మాత్రం పెరుగుతూ పోతున్నాయి. తప్ప నియంత్రించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ప్రజల విమర్శిస్తున్నారు. మార్కెట్లో ధరలు విపరీతంగా ఉన్నందున ప్రభుత్వము రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకు ఉల్లిగడ్డలు, ఉప్పు, పప్పులు తదితర నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయడుతున్నారు. రోజురోజుకు కూరగాయల తోటలు సాగు చేసే ఎకరాల సంఖ్య తగ్గుతుంది. సాగు చేసినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించడకపోవడంతో దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా దిగుబడి తగ్గిన నేపథ్యంలో దరలు పెంచక తప్పడంలేదు. సామాన్యులపై భారం పడుతుంది. నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. ధరలు తగ్గించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని వారి విమర్శిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సామాన్యులు నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ప్రజలు పెరిగిన ధరల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ శాతం మంది శాఖాహార భోజనంపై ఆసక్తి చూపుతున్నారు. మాంసాహారాన్ని అంతగా తినేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో శాఖాహారులు సైతం ఇబ్బందులు ఎదుర్కోత తప్పటం లేదు. ప్రభుత్వాలు స్పందించి వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. పెరిగిన ధరలను తగ్గించాలని పేద ప్రజలకు న్యాయం చేసేందుకు వారికి అండగా నిలిచేందుకు వామపక్ష పార్టీలు పోరాటానికి సిద్దమవుతున్నాయి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ధరలను తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి.





# దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి

మొదటి పేజి తరువాయి...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి గారు హాజరై మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని, వాటిని బయటకు తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు. సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్చంద మహిళ సంఘాల సభ్యులకు మేమంటోళ్లను ఇచ్చారు. అదేవిధంగా యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మేమంటోలు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వామి వివేకానంద చిత్రపటాన్ని యువజన సంఘాల సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి వి. శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువజన కేంద్ర కో ఆర్డినేటర్ వి. రాంబాబు, యువజన అవార్డు గ్రహీతలు కళింగ శేఖర్, సత్తినేని శ్రీనివాస్, అలువల విష్ణు, యువజన స్వచ్ఛంద మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

మొదటి పేజి తరువాయి...

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్మంతుని పేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ముత్తారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. హన మ్రంతునిపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివింది అర్థం చేసుకునేలా విద్యార్థుల గ్రహణ శక్తి మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలో మరమ్మత్తులకు గురైన కంప్యూటర్లను తొలగించాలని, విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం గ్రామంలోని అప్పర్ ప్రైమీర స్కూల్ విద్యార్థుల పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలనికలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించిన కలెక్టర్ మరో భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీ సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్‌లు జి.దశరథం, పి.నాగరాజు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# హత్యాయత్నం కేసులో రౌడీ షీటర్స్‌కు మూడు సంవత్సరాల జైలు శిక్ష

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఆసిరెడ్డిపల్లె గ్రామంలో వ్యక్తిపై హత్యాయత్నంకు పాల్పడ్డ ముగ్గురు రౌడీ షీటర్స్‌కు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సబ్ కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ గురువారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఎస్పీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంచ రాంరెడ్డి అనే వ్యక్తికి ఇదే గ్రామానికి చెందిన వివిధ కేసులలో రౌడీ షీటర్స్ గా ఉన్న కట్కూరి స్వామి, గంగుల శ్రీను, చింత శేఖర్ బావి పంచాయితీ విషయంలో తరుచూ గొడవలు జరుగగా స్వామి, శ్రీను, శేఖర్‌లు రాంరెడ్డిని చంపాలనే ఉద్దేశ్యంతో వారి వెంట తీసుకొని వచ్చిన కర్రతో దాడి చేశారు. రాంరెడ్డి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి చందుర్తి ఎస్ఐ నీలం రవి కేసు నమోదు చేసి, కోర్టులో ఛార్జి షీటు దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ తిరుపతి, లతీఫ్, సిఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ మధులు 11 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున బ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మి ప్రసాద్‌లు కేసులు వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ముగ్గురికి ఒక్కొక్కరికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేసులో నిందితులకు శిక్ష పడటంతో కృషి చేసిన పిపి వేముల లక్ష్మి ప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ తిరుపతి, తలీఫ్, సిఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కానిస్టేబుల్ మధులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విష పురుగు కుట్టి వాయుపుత్ర రైస్‌మిల్ వాచ్‌మేన్ మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్ మిల్ లో వాచ్‌మెన్ గా పనిచేస్తున్న సూరారం గ్రామం ఎల్కతుర్తి మండలానికి చెందిన చేపూరి కనకమల్లు ను విష పురుగు కుట్టడం వలన అతను మరణించారు. సూరారం గ్రామానికి చెందిన చేపూరి కనకమల్లు కమలాపూర్ మండల కేంద్రంలోని వాయుపుత్ర రైస్‌మిల్లు బచ్చు మాధవ రావు వద్ద వాచ్‌మెన్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 25న సాయంత్రం కనకమల్లును ఏదో విష పురుగు కుట్టింది. కాగా అతన్ని కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ రాత్రి మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కనకమల్లు కుమారుడు చేపూరి ఐలయ్య తన తండ్రి ఏదో విషపురుగు కుట్టడం వలన మరణించాడు తప్ప ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ఈత చెట్టు పై నుండి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు అమరగాని చంద్రయ్యగౌడ్ బుధవారం సాయంత్రం ఈత చెట్టు పై నుండి పడగా తీవ్ర గాయాలయ్యాయి. వెన్నుపూసకు తీవ్ర గాయం కావడంతో బంధువులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వెన్నుపూస ఎముకలు విరిగాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన గీతా కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం జూ

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం రోజున వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో గల విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజకసంఘం అధ్యక్షులు అరుకోలు ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రవీందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబసు, యాదవ సంఘం అధ్యక్షులు జెకె యాదవ్, తీగల అశోక్‌గౌడ్, అమరగాని లింగయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు కనకయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్‌గౌడ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సీపెల్లి గోపాలకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మీ నర్సయ్య, పున్నం రాజయ్య, అరుకోలు నర్సయ్య, అరుకోలు ఓదెలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. లపల్లి అధ్యక్షులు అమరగాని ప్రదీప్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

## మెట్లపై నుండి జారి వ్యక్తి మృతి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన మారం సతీష్(34) అనే వ్యక్తి శనివారం సాయంత్రం వర్షం పడుతుండగా బిల్డింగ్ పైకి ఎక్కి దిగే సమయంలో కాలుజారి ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు బలమైన దెబ్బలు తగిలి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. మృతునికి ఒక కొడుకు ఉన్నాడు. మృతుని భార్య మారం మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎలిగేడు, ప్రభాతవార్త



లాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పెర తిరుమలరెడ్డి బుధవారం అనారోగ్య కారణంతో మృతి చెందడంతో గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియలు పాల్గొని పాడే మోశాడు. మృతుడు విజ్జన్నకు ముఖ్య అనుచరుడు కావడంతో కుటుంబ సభ్యులను ఓదార్చి నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని వారి పిల్లలకు ధైర్యం చెప్పాడు. వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు, ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు, పరుశరాములుగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అంత్యక్రియలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ అందజేసిన భరోసా సేవా సంస్థ

ఎలిగేడు, ప్రభాతవార్త :

యూత్ ఫర్స్ సేవా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వారు గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుక్స్, బ్యాగ్స్ జామెంట్రీ బాక్స్ 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులను ప్రోత్సహించేందుకు మా సంస్థ ద్వారా విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు తాటి పెల్లి సతీష్‌బాబు, రాగా సుధకర్లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ప్లాస్టిక్ ఏజెన్సీలపై దాడులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీన పరుచుకొని రూ. 6వేల జరిమానాలు విధించడంతో పాటూ బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలె అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుట్టపై ఉరి వేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లక్ష్మీపూర్ గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు దాదాపు 30 నుండి 35 సంవత్సరాలు లక్ష్మీపూర్ గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి గుట్ట మీద ఉరి పెట్టుకొని చనిపోయాడు. అతని వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరైనా గుర్తుపట్టిన యెడల జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో దిగువ ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సదాకర్ ఎస్సై జగిత్యాల రూరల్ 8712656822 పై.కృష్ణారెడ్డి సిఐ జగిత్యాల రూరల్ 8712656816 ఓ ప్రకటనలో తెలిపారు.

## అదుపుతప్పి బోల్తాపడ్డ ఇసుక లారీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధి లోని గంగాపురి శివారులో గురువారం సాయంత్రం ఇసుకలారీ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని బోల్తా పడ్డ సంఘటనలో అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. మండలం లోని అడవిసోమన్‌పల్లి నుండి కరీంనగర్ వెలుతున్న ఇసుకలారీ గంగాపురి సమీపంలో అదుపుతపి బోల్తా పడింది. కాగా డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను స్థానికులు బయటకు తీశారు.

## ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు

ముత్తారం, ప్రభాతవార్త.



కోతి అడ్డు రావడంతో వాహనం అదుపు తప్పి కింద పడటంతో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు అయిన ఘటన ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు గురువారం చోటు చేసుకుంది. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన రాజు అనే వ్యక్తి ముత్తారంకు వెళ్లి తిరిగి కమాన్‌పూర్‌కు వెళ్తున్న క్రమంలో ముత్తారం పోలీస్ స్టేషన్ ముందు ఒక్కసారిగా కోతి వాహనంకు అడ్డురావడంతో అదుపు తప్పి పడిపోయాడు. సంఘటనను గమనించిన కానిస్టేబుల్ సంజీవ్, హోంగార్డు రాజు ప్రాథమిక చికిత్స కోసం అతన్ని ముత్తారం ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స చేయించారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ఎంపిడిఓ భీమ జయశీల**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపిడిఓ భీమ జయశీల తెలిపారు. బోయినిపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ భీమ జయశీల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.... రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత అని, తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటానికి దారి చూపిన యోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రవీందర్, ఏపివో సబిత, సీనియర్ సహాయకులు సురేష్ కుమార్, జూనియర్ సహాయకులు శ్రీనివాస్, టైపిస్ట్ వంశీకృష్ణ రెడ్డి, మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్స్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి బూతులు మాని అభివృద్ధికి పాటుపడాలి

### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ సీయం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను బూతులతో తిట్టడం మాని అభివృద్ధికి పాటుపడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇటీవల కాంగ్రెస్‌లో చేసిన కౌన్సిలర్ సజ్జు తిరిగి బీఆర్ఎస్‌లోకి రాగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్ ్టలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిందే కేసీఆర్‌యని, ఆయన తెచ్చిన తెలంగాణలో ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఆయననే విమర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలువాలే తప్పా హైదరాబాద్‌లో నిరుపేద భవనాలు కూల్చి వారిని మానసికక్షోభకు గురి చేస్తున్నారని విమర్శించారు. తాను ఎమె ్మల్యేగా ఉన్న సమయంలో కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికలకు ముందు కోరుట్ల అభివృద్ధి కోసం రూ. 20కోట్ల నిధులు తీసుకువస్తే అట్టి నిధులను సైతం రాకుండా అడ్డుకోవడాన్ని ప్రజలు అర్థం చేసుకుంటు న్నారన్నారు. తమ పార్టీ నుండి కాం గ్రెస్‌లోకి వెళ్లిన వారంతా మళ్లీ బీఆర్ఎస్‌లోకి తిరిగిరా వాలని వారిని కన్నబిడ్డలా చూసుకుంటామన్నారు. తన కొడుకు ఎమె ్మల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల కోసం ఎంతగానో పనిచేస్తు న్నారన్నారు. ఒక వైపు రాష్ట్ర సమస్యలపై, మరోవైపు కోరుట్లనియోజకవర్గ సమస్యలపై దృష్టి సారిస్తూ ముందుకు పోవడం గర్వకారణమన్నారు. ఈ సమావేశంలో నాయకులు చీటి వెంకట్రావ్, దారిశెట్టి రాజేష్, ఫహీం, సింగిరెడ్డి నారాయణరెడ్డి, పేర్ల సత్యం, బాబా, బట్టు సునీల్‌లతో పాటూ పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



### భావి తరాలకు స్ఫూర్తి ఐలమ్మ జీవితం

కోరుట్ల, ప్రభాతవార్త

భావి తరాలకు స్ఫూర్తిదాయం చాకలి ఐలమ్మ జీవితమని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు అన్నారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్ మూలమలుపు వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు అన్నం అనీల్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, రుద్ర శ్రీనివాస్, గంధం గంగాధర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి : మండలంలోని కట్లకుంట గ్రామంలో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాయుధ పోరాటానికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు చెలిమెల నర్సయ్య, బండపల్లి రాజేష్, రమేష్, అశోక్, శంకర్, రఘు, నరేష్, మహేష్, ధర్మేందర్, శేఖర్, రాజేశం, రాజేందర్, రాకేష్, మహేష్, రవి, రాజేశం, గణేష్, శ్రీనాథ్, నితిన్, వినయ్, శివ, లక్ష్మణ్, నరేష్, ఆకాష్, రిశ్వంత్, దినేష్, పరుశురాం, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తాటికొండ విష్ణు భార్య మరణించగా వారి కుటుంబ సభ్యులను,అదే గ్రామానికి చెందిన పైడిపల్లి దయాకర్ రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను అలాగే సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పొతుగంటి శంకర్‌గౌడ్ తల్లి, సోదరుడు మరణించగా శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజం,మాజీ ఎంపీటీసీ పొతుగంటి వెంకగౌడ్,ముంజ రాజాగౌడ్,ఎన్నమనేని రామచంద్రరావు,మహేష్‌రెడ్డి,తాటికొండ మోహన్‌లు ఉన్నారు.

# రాంలీల మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



దసరా ఉత్సవాలు నిర్వహించన్ను ఎల్ యం డీ కాలనీలోని రాంలీలా మైదానంను మానకొండూర్ శాసనస భ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురు వారం సాయంకాలం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి,కో- కన్వీనర్ గవ్వ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి,మాచర్ల అంజయ్యగౌడ్,గూడ కమలాకర్,దుర్గ ప్రసాద్, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు,బుధరాపు శ్రీనివాస్,కొండల్ రావు,ఎల్లారెడ్డి, రఘునాధరావు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామ పంచాయతి అవరణలో అయా అంగన్‌వాడి కేంద్రాల గర్భిణిలను,బాలింతలను,పిల్లల తల్లులను పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ రాధిక నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణిలు అంగన్‌వాడి కేంద్రాల్లో త్వరగా పేరు నమాదు చేసుకోవాలని,అరునెలలు నిండే అంతవరకు ఒకపూట సంపూర్ణ భోజనం అంగన్‌వాడి కేంద్రాంలోనే చేయాలన్నారు.అరునెలల నుండి మూడు సంవత్సరాల వరకు 2.5కెజి బాలమృతం పదహారు కొడి గుడ్లు తీసుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నవీన్, అంగన్‌వాడి టీచర్లు విమల,రాజమణి,కాలేశ్వరి,మంజుల, శైలజ,సుజాత,భాగ్యలక్ష్మి, అయాలు సుకన్య,నర్సమ్మ,జ్యోతి,పుష్ప.అశా పద్మ,లక్ష్మి,వనిత, స్వప్న, గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రం లో కరీంనగర్ - వరంగల్ రహదారి పై ఉన్న బస్టాండ్ కు రాత్రి సమయంలో బస్సులు బస్టాండ్ లోకి రాకుండా ప్రయాణికులను రోడ్డు పైననే దింపేస్తున్నారు. కరీంనగర్, సిరిసిల్ల హుజురాబాద్ ఆర్టీసి డిపో బస్సులు బస్టాండ్ ఎదురుగా ఉన్న రహదారి పైన ప్రయాణికులను దింపడం వలన బస్టాండ్ లో వేచి ఉన్న ప్రయాణికులు వెళ్ళడానికి ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసి అధికారులు వెంటనే స్పందించి రాత్రి వేళల్లో బస్టాండ్ లోకి బస్సులు వెళ్ళాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త



# నిబద్ధత గల నేత కామ్రేడ్ సీతారాం ఏచూరి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



దేశం ఒక గొప్ప నిబద్ధత గల నేతను కొల్పోయిందని ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే అతి కొద్ది మంది నాయకుల్లో సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఒకరని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు. పట్టణంలోని సి. ప్రభాకర్ గ్రంథాలయ ఆవరణలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస ్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ జువ్వాడి కృష్ణారావు, సామాజిక నేత తుల రాజేందర్‌రావులో కలిసి పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా ఢిల్లీ జేఎన్‌యూలో సీతారాం ఏచూరి పోషించిన పాత్ర అప్పట్లో దేశ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందని పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా దేశ రాజకీయాలలో లౌకిక వాదం కోసం జీవితాంతం పోరాటం చేసిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం రాజం, చెన్న విశ్వనాథం, రాస భూమయ్య, సుతారి రాములు, తిరుపతినాయక్, కుంజం శంకర్, మౌలానా, ముక్రమ్, రాధక్క, శాంతక్క, షాహిద్, మహ్మద్ షేక్, వంశీ, అలీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సరుకుల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సినారే కళాభవన్‌లో 40మంది నిరుపేద కుటుంబాలకు రూ. లక్ష 20వేల విలువ గల నిత్యావసర సరుకులను లయన్స్ క్లబ్ ఇంటర్నేషన్ 320జీ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేష్‌రావు, రెండవ ఉప గవర్నర్ మోర బద్రేశం చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. ఈ కార్యర్కమంలో రిజినల్ చైర్మెన్ పోతని ప్రవీణ్, జోన్ చైర్మెన్ ఆడెపు కమల, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, చాప కిశోర్, వందన, మహేందర్, నరేంద్ర, గీతారవి, వనపర్తి చంద్రమోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో సత్తాచాటిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త




సూ ్కల్ గేమ్స్ ఆఫ్ పెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా జగిత్యాల జోనల్ స్థాయిలో కోరుట్ల మండలం అండర్ -17బాయ్స్ కబాడ్డీ విభాగంలో జోనల్ స్థాయిలో కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల టీం ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాటా ్లడుతూ విద్యార్థులకు విద్యతో పాటూ మానసిక ఉల్లాసానికి, శరీరక దారుఢ్యానికి క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. మా స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించడం గర్వంగా ఉందన్నారు. కోరుట్ల జట్టు ( పథమ స్థానంలో నిలవడంలో తమ ఆట తీరును ఉత్తమ ప్రతిభ కనబరిచిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ 9వ తరగతి విద్యార్థులు సర్జీత్, లక్ష్మీ, శివప్రసాద్‌లను స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ అభినందించారు. కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, పీఈటీ గౌతమి, అనసూర్య, నరహరి పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్యాతం రవీందర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అణిచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అనంతరం మండలంలోని తిరుమలాపూర్, చిల్వాకోడూర్, శ్రీరాములపల్లి, గ్రామాలకు చెందిన పబ్బ రవీందర్, మెడపట్ల గంగయ్య, తరాల్ల బుచ్చిరాజవ్వలు అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. వెంట మాజీ ఎంపిపి, జెడ్పిటిసి నక్క శంకరయ్య, గోస్కుల జలేంధర్, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్తయ్య, మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, ఎరవేని రమేష్, హన్మంతరెడ్డి, భలబక్తుల కిషన్, అలిశెట్టి రవీంధర్, పావని నగేష్, మాజీ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, కనుకుట్ల లింగారెడ్డి, బోయపోతు గంగాధర్, కలకోట సత్యం, మాజీ జెడ్పి కో ఆప్షన్ అంజద్, కూన రాజేంధర్, చెవుల రవీంధర్, స్వామి, మాజీ ఎంపిటిసి మహ్మద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామార్థ్యాలు పెంపొందించాలి

బుగ్గారం,ప్రభాతవార్త :

నేషనల్ అచీవ్మెంట్ సర్వే(నాస్) పరీక్ష లక్ష్యంగా విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డిలు సూచించారు. గురువారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, బుగ్గారం మండలాల ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లోని జీవ శాస్త్రం స్కూల్ అసిస్టెంట్లకు ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశించిన అభ్యసనా ఫలితాలను విద్యార్తులందరూ సాధించేలా వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళిక, బోధనోపకరణాలు వంటి



వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ పెద్దిరాజు, సబ్జెక్టు రిసోర్స్ పర్సన్‌లు తిరుపతి, నర్సయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పురుషోత్తం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలకు కృషి చేస్తాం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ వీర వనిత చిట్యాల(చాకలి ఐలమ్మ) ఆశయాలు నెరవేర్చడానికి కృషి చేస్తామని రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం అన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో రజక సంఘం అధ్యక్షుడు సత్యం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర నారి చిట్యాల ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ భీమ సంతోష్, పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్లు కట్ట లక్ష్మణ్, జెరిపోతుల కొమురయ్య, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, ముస్కు లింగారెడ్డి, నర్సాపురం రవీంధర్, కట్ట మహేష్, నల్ల సతీష్‌రెడ్డి, చెవులమద్ది హన్మండ్లు, రాపల్లి గంగన్న, తాడూరి సత్యనారాయణ, విజయ్, అంజన్న, మల్లయ్య, వెంకటేష్, జలేంధర్, నేరెళ్ల మహేష్, శాతల్ల మహేష్, శాతల సత్యనారాయణ, శాతల భూమయ్య, శాతల తిరుపతి, ఓగులాపూరం నర్సయ్య, శాతల పెద్దరామయ్య, కట్టుకూరు రాములు, నేరెళ్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సరైన ప్రణాళికతో చదివితే ఉద్యోగం సాధించవచ్చు

ధర్మపురి,ప్రభాతవార్త :

సరైన ప్రణాళికతో చదివితే పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థులు ఉద్యోగాలు సాధించవచ్చుని, విన్నర్స్ పబ్లికేషన్ సలహాదారు ప్రసన్న హరికృష్ణ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం సన్నద్ధమవుతున్న పలువురు విద్యార్థిని విద్యార్థులకు స్థానిక గ్రంథాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ గురించి ఆలోచించకుండా కేవలం చదువుకునే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పోటీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు తమ విన్నర్స్ పబ్లికేషన్ ద్వారా రూపొందించిన పుస్తకాలను ఎంతోమందికి ఉచితంగా అందించామని పేర్కొన్నారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా తరగతులు నిర్వహిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధులకు ఆటల పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా గాయత్రి ఆనాధాశ్రమంలో వృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు బాల్ బాస్కెట్ ,పచ్చీస్, వైకుంఠ పాళీ ఆటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ, పోషణచట్టంపై అవగాహన కల్పించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించే వాక్ దాన్ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోటీల్లో గెలుచుకున్న వృద్ధులకు హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సంక్షేమ శాఖ సూపరిండెంట్ చంద్రమోహన్, ఎఫ్ఆర్ఓ కొండయ్య, సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య, సీనియర్ సిటిజెన్ల నాయకులు వెల్ముల ప్రకాష్‌రావు, దేవేంధర్‌రావు, పబ్బా శివానందం, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీవాణి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ జగిత్యాల జిల్లా ఎస్‌జిఎఫ్ 2024 క్రీడల్లో భాగంగా జగిత్యాలలో జరిగిన జిల్లాస్థాయి అండర్-17 బాలికల వాలీబాల్ పోటీలలో ఎండపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎలిగేటి శ్రీవాణి ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఎలిగేటి శ్రీవాణిని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ కృష్ణవేణి తదితరులు అభినందించారు.

## ప్రజ్ఞా గ్లోబల్ స్కూల్‌కి డైనమిక్ అవార్డు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ నందు గల ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్‌కి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ ప్రధానం చేసే డైనమిక్ స్కూల్ అవార్డు 2024 ఈ పాఠశాలకు లభించింది. ఈ విజయం, ప్రిన్సిపల్ జనగం అనిల్ యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వం ప్రజ్ఞ యాజమాన్యం మద్దతు, మా కష్టపడి పనిచేసే ఉపాధ్యాయుల అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. మా అకాడమిక్ ఇంచార్జ్ రాజశేఖర్ ఆదర్శప్రాయమైన సహకారం అందించినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతూ మా మొత్తం బృందం యొక్క నిబద్ధతతో మేము ఈ మైలురాయిని చేరుకున్నాము అని అవార్డులు స్వీకరించిన ద్వారా బాధ్యత అనేది పెరుగుతుంది అని మునుముందు ఇంకా నాణ్యమైన విద్యను అందించడానికి తోడ్పడుతుందని స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ తెలియజేశారు.

## తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ

**- అడిషనల్ కలెక్టర్ రాంబాబు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రైతాంగ పోరాట యోధ, ఆత్మగౌరవ వీరనారి చాకలి ఐలమ్మ అని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ ఐవోసి కాంప్లెక్స్‌లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలు వేసి అడిషనల్ కలెక్టర్ రాంబాబుతో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా, ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, ఏవో హన్మంత్‌రావు, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఆట వస్తువులు బహుకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :



మనమడి పుట్టినరోజు సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలోని న్యూ హరిజన వాడ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రానికి గురువారం ఆటవస్తువులను బహుకరించారు. తమ కూతురి కుమారుడైన రాహుల్ పుట్టినరోజు సందర్భంగా ధర్మపురికి చెందిన తన తాతయ్య, అమ్మమ్మ, చాడ బుచ్చన్న, పద్మలు ఏదైనా ఒక మంచి పని చేయాలనే ఉద్దేశ్యంతో చిన్నపిల్లలు ఆడుకునే ఆట వస్తువులను కొనుగోలు చేసి అంగన్వాడీ కేంద్రానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడీ కార్యకర్త మాధవి లత, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో దగా పడ్డ వారికి ముందుగా న్యాయం చేయండి

**- ఆర్కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగ విషయంలో దగా పడ్డ నిరుద్యోగులకు ముందుగా న్యాయం చేయాలని ఆర్కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎంతో మంది యువకులను ఆర్ఎఫ్‌సి ఎల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చాలా మంది వద్ద పైసలు దండుకున్నారని, అయితే అప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇప్పటి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయిన యువతకు ఖచ్చితంగా ముందుగా న్యాయం చేస్తామని మాట ఇచ్చారని, ఇచ్చి మాట ప్రకారం న్యాయం చేయాలని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి వచ్చే విష వాయువుల వల్ల ఇబ్బంది పడేది విఠల్ నగర్ 35, 13, 12 డివిజన్‌ల ప్రజలని, వారి ప్రాణాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, అంతేకాని ఇప్పుడు ఆర్ఎఫ్‌సిఎల్‌లో స్థానికేలకు ఉద్యోగాలు కావాలని ఎవరూ ఎదురు చూడటం లేదని, ముందుగా ఆర్ఎఫ్‌సిఎల్ వల్ల ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# పలు కుటుంబాలకు అడ్లూరి పరామర్శ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గొల్లపల్లి మండలంలో పలువురు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని అనారోగ్య ఇతర కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడ్డ గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన జెరిపోతుల అనిల్,గుంజపడుగు గ్రామానికి చెందిన పస్తం అంజలి,సిరికొండ లచ్చన్నలు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు.తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చిత్తారి గురువయ్య పబ్బ రవీందర్,కొత్తూరి రాజనర్సయ్యలు అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఆయన వెంట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి,యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతం,రాపల్లి గంగన్న,చాడ సత్తన్న,జెరిపోతుల కొమురయ్య,కట్ట లక్ష్మణ్,తుర్పాటి అంజన్న,కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

## రాఘవాపూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



పెద్దపల్లి రాఘవాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న, ఫైనాన్స్ లిటరసీ సేరు సంధ్యారాణి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంకల్ప్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుందని, ఆడ పిల్లల రేటును పెంచడం, శిశు మరణాల రేటును తగ్గించడం, బేటి బచావో బేటీ పడావో ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లల భద్రత కోసం పని చేసే హెల్ప్‌లైన్ నెంబర్లు, ఫోక్సో చట్టం, లింగ నిషేధ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, లింగ వివక్షత, రుతుక్రం, వ్యక్తిగత పరిశుభ్రత, క్లోత్ ప్యాడ్ వినియోగం, ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బి.హన్మంతు, ఉపాధ్యాయ బృందం, పిల్లలున్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన సింగిరెడ్డి నరేష్‌రెడ్డి

**భీమారం,ప్రభాతవార్త :**



ఉమ్మడి మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన ఆకుల ప్రభాకర్,భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లి సతీష్‌ల కుటుంబాలకు దోషిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డికి స్థానిక నాయకులు వాళ్ల కుటుంబ పరిస్థితి గురించి తెలుపగానే ఒక్కొక్క కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.అలాగే వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎండి రాయబోస్ కుటుంబాన్ని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారిని పరామర్శించి,అధైర్య పడద్దని అంతా మంచే జరుగుతుందని చెప్పారు.ఆర్థిక సహాయం చేసిన కుటుంబాలు నరేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట స్థానిక సభ్యులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :**



ఈరోజు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆదేశాలతో స్వచ్ఛ తహీ సేవ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు మరియు విద్యార్థినులతో ఎస్‌హెచ్ఎస్ అక్షరాల ఆకృతిలో 600 మంది విద్యార్థులతో గురువారం ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ తడిచెత్త పొడిచెత్త వేరు చేసి ఇవ్వాలని తెలియజేశారు. ప్లాస్టిక్ కవర్ వాడవద్దని జూటు బ్యాగులు వాడాలని మీ సకుటుంబ సభ్యులకు తెలియజేయాలని విద్యార్థులతో విన్నవించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం నర్సయ్య అశోక్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**

మెట్‌పల్లిలో మండల విద్యాధికారి కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ గురువారం సన్మానించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో, పట్టణంలో విద్యాపరంగా ఇలాంటి సమస్యలు ఉన్న వాటిని త్వరగా పరిష్కరించి పిల్లలకు ఎలాంటి అవసరం కలవకుండా స్పందించాలని కోరారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా మేము సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ లింగాపూర్ దేవస్థానం కమిటీ చైర్మన్ రామానుజన్, మెట్‌పల్లి ఎద్దుల లక్ష్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :**



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు గురువారం పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు , బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో జెట్టి లింగం అంజిరెడ్డి, షేక్ మహమ్మద్ నాయకులూ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**



వీరనారి, ధీరవనిత మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండలంలోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే బర్దిపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఆవరణంలో తాజా మాజీ సర్పంచ్ సంగం సాగర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు నర్సయ్య, దేవన్న, రాందాస్, గణేష్, చిన్నయ్య, రావులు, పెద్ద గంగారం, ఒరుగంటి సాగర్, దిలీప్, శేఖర్, అజయ్, అశోక్, జగదీష్, శ్రీనాథ్, మధు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్‌కు తరలి రావాలి..

**మల్లాపూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**



అక్టోబర్ 4న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలి రావాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతు నాయకులు పిలుపునిచ్చారు. మల్లాపూర్ మండల కేంద్రంలో రైతులతో మాట్లాడతూ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ ఎకరానికి 15,000 రైతుల భరోసా, అలాగే వరికి క్వింటాల్‌కి 500 బోనస్ ప్రకటించాలని కోరుతూ చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, నోముల నరసింహారెడ్డి, ఎలిసె పాపన్న, గడ్డం రాజిరెడ్డి, బద్దం మహేందర్, బందెల మల్లయ్య, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి, గోపిడి శ్రీనివాస్, న్యావనంది లింబరెడ్డి, నల్ల నారాయణ, మొరపు జలపతి, బండి లింగాస్వామి, గడ్డం వెంకట్ రెడ్డి, రైతు సంఘం ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణంలో ఇటీవల మరణించిన న్యాయవాది రజాక్ సోదరుడు కాంగ్రెస్ నాయకుడు మారంపల్లి శంకర్ తల్లి ఇటీవల మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పట్టణంలోని వారి గృహాలలో రజాక్‌ను మారంపల్లి శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం వార్డ్ కౌన్సిలర్ యమ రాజయ్య సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ హాఫీజ్ తెడ్డు ఆనంద్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అహ్మద్ సోహెల్ తదితరులు ఉన్నారు.

# అహంకార పూరిత మాటాలు మానుకో కేటీఆర్

**- ప్రతి మహిళకు నాణ్యమైన రెండు చీరాలు అందిస్తాం**

**- బతుకమ్మ చీరాలను సూరత్ నుండి తెప్పించి కోట్లు సంపాదించింది ఎవరు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో జరిగిన అవకతవకాలు, అక్రమాలు అవినీతి మొత్తం బయట పెడుతాం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ అన్నారు. గురువారం సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన అహంకార పూరిత మాటలు కేటిఆర్ మానుకోవాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల నేతన్నల మీద అవినీతి అక్రమాలకు పాల్పడిన కేటీఆర్ ముందుగా సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు అనేక అర్డర్లు అందించమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మహిళకు నాణ్యమైన రెండు చీరలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని గుర్తు చేశారు. బతుకమ్మ చీరల బకాయిలను పెండింగ్ పెట్టినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నేత కార్మికులకు సంబందించిన అనేక పథకాలను అమలు చేశామని అన్నారు. రానున్న రోజుల్లో సిరిసిల్ల జిల్లాలో మీరు చేసిన అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని హెచ్చరించారు. బతుకమ్మ చీరాలను సూరత్ నుండి తెప్పించి కోట్లు సంపాదించినది ఎవరు అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై పోరాటం చేసిన మిమ్మల్ని గద్దె దించిన మొగోడు అని అన్నారు. ముఖ్యమంత్రి 9నెలల్లో ఒక్క రోజు కూడా సెలువు పెట్టలేదన్నారు. అధికారులు మేధావులు సూచనలు తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నాం అని అన్నారు. బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు అని అన్నారు. కేటీఆర్ అధికారం పోయిన దురహరం పోగరు మాటలు బంద్ చేయడం లేదని అన్నారు. బతుకమ్మ చీరలపై ఇంకా రాజీకయం చేస్తు కాలయాపన చేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో గెలవడానికి నేతన్నలకు బకాయిలు పెట్టి వారి జుట్టు చేతుల్లో పెట్టుకోవాలని చుశావు అని అన్నారు. బతుకమ్మ చీరలకు 197 కోట్ల బకాయిలు పెట్టింది నీవు కదా అని అన్నారు. ఇండియాన్ ఇన్సి ట్యూట్ అఫ్ హన్డ్లూమ్స్ టెక్నాలజి నందు 60 సీట్లు గాను 12 మంది విద్యార్దులు రాజన్న సిరిసిల్ల నుండి అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని అన్నారు. సిరిసిల్లలో కాటన్ పాలిస్టర్ ఉత్పత్తులు ఎక్కడి పోయినాయి అని అన్నారు. సిరిసిల్ల మార్కెట్ ని దూరం చేసింది నీవు కాదా అని కదా రాష్ట్రన్ని 7లక్షల కోట్లు అప్పులు చేసిన మేము ప్రజాపాలన చేస్తున్నాం అని అన్నారు. కేటిఆర్ ఇకనైన నీ బుద్ధి మార్చుకో అని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటు గెలువ లేదని అన్నారు. మళ్లి ఉప ఎన్నికలు అంటున్నావ్ వస్తే బిఆర్ఎస్ పార్టీ నామరుపాలు లేకుండా పోతుందని అన్నారు. మొన్నటి కంటోన్నెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం జరిగిందని తెలిపారు. మహిళల సంఘూలకు కోటి 30లక్షల చీరాల అర్డర్స్ ఇస్తామని సిఎం చెప్పారు అని గుర్తు చేశారు. మహిళలను అర్టిసిలోని ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే వారిని రికార్డు డాన్సులు కు పని కి వస్తుందని అన్నావు .బీఅర్ఎస్ పార్టీ స్కీంలు అన్ని స్కాం లే అని అన్నారు. హైడ్రాతో ప్రజల సంపాదన కాపాడే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. కబ్జాకు గురి అయిన నాళాలు చెరువులు కాపాడుతున్నాం అని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన అవకతవకలపై అన్ని త్వరలోనే బయటకు తీస్తం అని అన్నారు. నీవు వాటికి సమాదానం చెప్పాలి ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్‌లో మిగిలేది అ నాలుగురే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వేలుమల స్వరుప, సంగీతం శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్పూర్తిదాయకం

**- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

చాకలి ఐలమ్మ పోరాటం స్పూర్తిదాయకమని పలువురు కొనియాడారు. రజక సంఘం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల నర్సింలు ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద గురువారం జయంతుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నూతన చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ బాయి, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, రజక సంఘం రాష్ట్ర నాయకులు బాలమల్లు, జి.మల్లేశం, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆగయ్య, మండల రజక సంఘం అధ్యక్షులు కంచర్ల నర్సింలు, వివిధ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరంజరిగిన సభలో బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ బాయి, సింగల్ విండో అధ్యక్షులు



గుండారపు కృష్ణా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, అడ్వకేట్ పసుల కృష్ణ, మహాజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు పెద్దూరి కిష్టయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, వివిధ పార్టీల మండల అధ్యక్షులు నంది కిషన్, మెండే శ్రీనివాస్ యాదవ్, ఘంట కార్తీక్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, నాయకులు బండారి బాల్ రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా అల్మాస్పూర్, వెంకటాపూర్ రజక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ, రజాకార్లను ఎదురించిన పోరాట యోధురాలు, చిట్యాల (చాకలి) ఐలమ్మ 129వ జయంతి వేడుకలను తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొరల పెత్తనాన్ని ఎదురించిన పోరాట యోధురాలు, రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత, చిట్యాల (చాకలి) ఐలమ్మ స్పూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. ఐలమ్మ పోరాట స్పూర్తిని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. దొరల పెత్తనానికి ఎదురెళ్లిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైందని వెల్లడించారు. తొలి భూపోరాటానికి నాంది పలికి దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించిన తొలి మహిళని తెలిపారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్పూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలున్నారు.






## వాటర్ ఎక్కిట్యాంక్ రేషన్ డీలర్ల నిరసన

సిరిసిల్ల టౌన్ ప్రభతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లలో భర్తి చేసిన రేషన్ షాపులను మాకే ఇవ్వాలని మాజి రేషన్ డిలర్లు పట్టణంలోని సాయినగర్ వాటర్ ట్యాంక్ గురువారం ఎక్కి పెట్రోలు బాటిలుతో అందోళ చేశారు. కోత్తవారికి ఇచ్చిన రేషన్ షాపులను రద్దు చేసి మా షాపులు మాకే ఇవ్వాలని అన్నారు. సంఘటన స్థలంకు అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ చేరుకొని అందోళ కారులతో చర్చిస్తున్నారు. కలెక్టర్ కోత్త వారికి ఇవ్వడం సరికాదని మాకే ఇవ్వలని లేకుంటే పెట్రోలు పోసుకోవడం జరుగుతుందని అన్నారు. రుణ, జిందం చక్రపాణి, బోల్లి రాంమోహన్, చిక్కల రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కలిసిన మార్కెట్ కమిటి చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ గురువారం మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వేలుమల స్వరుప రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. శాలువతో సత్కరించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మార్యద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందజేశారు. వీరి వెంట తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**- పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆమే కొనసాగించిన ఉధ్యమ స్పూర్తిని కొనియాడారు. ఐలమ్మ జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదట తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటం చేసిన వీర వణిత చాకలి ఐలమ్మనే అన్నారు. ప్రతి ఒక్కరు ఆమే స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, రజక సంఘం అధ్యక్షులు గుండారపు మహేందర్, ప్రధాన కార్యదర్శి గూడెపు రవి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మండల శాఖ అద్యక్షులు మహ్మద్ హమీద్, పాపగారి వెంకటస్వామిగౌడ్, గంట అశోక్, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, గ్రామ పురోహితులు రాచర్ల పార్ధసారధి శర్మ, రజక సంఘ నాయకులు చిన్నమైసన్నగారి నర్సయ్య, రాజనర్సు, లచ్చయ్య, పర్శరాంలు, అంజయ్య, అజయ్, రాములు, పోచయ్య, బూదయ్య, మాజీ ఉప సర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, నాయకులు గంద్యాడపు రాజు, ఎగదండి స్యామి, లింగంయాదవ్, పెద్దవేణి వెంకట్ యాదవ్, మహబాబ్‌అలి, వహీద్, బండ రమేష్, మహ్మద్ షఫీలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాధికారి చంటి గంగారాం గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన తీరును పరిశీలిం చారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదాని విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. బోధన తీరును పర్యవేక్షించారు. అదేవిధంగా పాఠశాలలోని మౌళిక వసతులు తదితర సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

# సాయుధ పోరాట నిప్పు కణిక వీరనారి చాకలి ఐలమ్మ





## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం
## స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్
### పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాయుధ పోరాట నిప్పు కణిక,తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌తో కలిసి చింతకుంట చెరువు సమీపంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధపోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు.బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని,నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం,తెలంగాణ ఆస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి,కృషి గురించి తెలిపారు.ఐలమ్మ జయంతి,వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందని అన్నారు.నైజాం రాచరిక పాలనలో భూస్వామ్య వ్యవస్థను నిర్వహింప విధంగా దున్నే వారిదే భూమి ఆలోచన విధానంతో ఆనాటి భూస్వామ్య వ్యవస్థను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని,ఆనాటి రజాకర్లను ఎదిరించి పోరాటం చేయడమే గాని నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా పోరాటం చేయడంలో ముందు నిలిచినటువంటి ఐలమ్మ అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ స్ఫూర్తి మన ఆడబిడ్డలకు నింపే విధంగా ఇప్పటి విద్యార్థినులకు ఐలమ్మ స్ఫూర్తిగా తీసుకొని ఒక ఆత్మ విశ్వాసం తోని ముందుకు పోయే విధంగా ఉండాలని ఒక భావనతో మహిళా యూనివర్సిటికి ముఖ్యమంత్రి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ పి.రాంబాబు,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్,మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య,సంబంధిత అధికారులు,కౌన్సిలర్లు,వివిధ సంఘాల సభ్యులు నాయకులు,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పలుశాఖలలో సిబ్బంది కొరత తీర్చాలని
## మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించిన ఎండి షాకీర్



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు గురువారం కలిసి పట్టణంలోని పలు సమస్యల గురించి తెలిపి పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఎండి షాకిర్ మాట్లాడుతూ మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్లో ప్రస్తావాలు గైనకాలజీక ఎండి, ఎంఎస్ జనరల్ సర్జన్ మరియు మున్సిపల్ సానిటేషన్ అలాగే మెట్పల్లి పట్టణంలో పలు ఏరియలో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది బదిలీపై వెళ్లారని మెట్పల్లి పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత ఉందని దాన్ని భర్తీ చేయాలని వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ మున్సిపల్ పోలీస్ స్టేషన్ నాలోని సిబ్బంది సమస్యలు తీర్చాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు వాటిని త్వరలో పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.

## చెత్త రీసైకిలింగ్‌పై మెప్మా ఆర్‌పిలకు అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా చెత్తను రీ సైకిలింగ్ చేసే ప్రక్రియపై మెప్మా ఆర్‌పిలకు అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం మెప్మా విభాగం సిబ్బంది, ఆర్‌పిలతో సమావేశం నిర్వహించి అవగాహన పరిచి, అనంతరం వారితో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, సూపరింటెండెంట్ ఆంజనేయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, టిఎంసి ఊర్మిళ, సిఓ శ్వేత, ఆర్‌పిలున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### సాయుధ పోరాట స్ఫూర్తి ఐలమ్మ : జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం,చట్టం పరిధిలో కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది చిట్యాల ఐలమ్మ అన్నారు.తెలంగాణ స్వాతంత్రోద్యమంలో,నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనతి చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని,వారి ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు,ఎవో శశికళ,డిఎస్పీ రవీంధ్రకుమార్,డిసిఆర్‌బి,ఎస్బీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,ఆరిఫ్ అలిఖాన్,ఆర్ఐలు రామకృష్ణ, వేణు, ఆర్ఎస్సైలు,డిపివో కార్యాలయం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్, సెక్రటరీ రాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, శంకర్ నాయక్, బాలరాజ్‌కుమార్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, నగునూరి సుజాత, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, కల్వల సంజీవ్, దుబాసి మల్లేష్, నగర పాలక సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఎఇలు మునీందర్, మీర్, మెప్మా టిఎంసి ఊర్మిళ తదితరులున్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో 80శాతం ఉద్యోగాలు కల్పించాలి

### - సిజిఎంకు మేయర్, కాంగ్రెస్ నేతల వినతి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో పని చేస్తున్న స్థానకేతరులను తొలగించి, స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్‌ఎఫ్‌సిఎల్ సిజిఎం ఉదయ్ రాజ్ హంసన్‌కు మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ గురువారం డిమాండ్‌నోటీస్ అందజేశారు. స్థానికేతరులందరినీ ఆర్‌ఎఫ్‌సిఎల్ నుంచి తొలగించి, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన తదుపరి చర్యలు అక్టోబర్ 01, 2024లోపు తీసుకోవాలని, లేకపోతే తర్వాతి రోజు నుంచి స్థానిక నిరుద్యోగ యువతకు ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో 80శాతం ఉద్యోగాలు ఇచ్చేంత వరకు శాంతియుతంగా దశల వారిగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.

# తెలంగాణ మహిళ వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** భూమికోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొని తెలంగాణ మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నాటి దొరల గడీలకు దీటుగా ఆమె పోరాడిందని, నేటి మహిళలు వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఐలమ్మ దేశ వ్యాప్తంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని అన్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిమ్మటూరి సాయికృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మాజీ సర్పంచ్ పంజాల రామ్ శంకర్ గౌడ్, కొలిపాక శంకర్, నల్ల బాలరాజు, వెంకటేశ్వర్లు, వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం, సదానందం, వెంకటస్వామి, కొలిపాక మహేష్, నల్ల సుమన్, పంజాల శ్రీధర్ గౌడ్, నల్ల రాజు, సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, సందీప్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.యూ లైబ్రరీకి పోటీ పరీక్షల పుస్తకాల అందజేత

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ సోషల్ సైన్సస్ సెమినార్ హాల్‌లో గురువారం ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ బిఎన్‌రెడ్డి హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్, డాక్టర్ బిఎన్ రెడ్డి పోటీ పరీక్షలకు అవసరమైన వివిధ పుస్తకాలను విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి అందించినట్లు ఒక ప్రకటనలో యూనివర్సిటీ అధికారులు తెలిపారు. డాక్టర్ బిఎన్ రెడ్డి మాటలాడుతూ భారతదేశం అత్యంత ఎక్కువ మానవ వనరులు కలిగిన దేశం అని మిగితా దేశాలతో పోలిస్తే చదువుకున్న యువత భారతదేశంలోనే ఎక్కువ ఉందన్నారు. వారికి అవసరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే భారతదేశం ఆర్థిక వ్యవస్థ అమెరికా ని మించి పోతుందని తెలిపారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని వారి గమ్యాన్ని చేరుకోవటానికి ప్రణాళికలు వేసుకోవాలని సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుకొని వివిధ రంగాలలో రాణించాలని అందుకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను బిఎన్‌రెడ్డి హెల్త్ ఫౌండేషన్ నుండి అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి సురేష్ చంద్రమోహన్ మాట్లాడుతూ పుస్తకాలకు మించిన సంపద ఏం లేదని వాటిని మనలో ఒక భాగం గా చేసుకొని చదవాలన్నారు. ఆర్థిక సమస్యలను అడ్డుగా చేసుకోకుండా అవసరమైన పుస్తకాలను గ్రంథాలయం నుండి పొంది అభ్యశించి మంచి ఉద్యోగాలను సాధించాలన్నారు. సమాజంలో ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న కోర్సులను ప్రభుత్వం డిజైన్ చేసిందని వాటిని ఉపయోగించి మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందాలని చెప్పారు. ఎంచుకున్న రంగాలో అవకాశాలు లేకున్నా, అవకాశాలు ఉన్న రంగాలలో రాణించేలా అభ్యసన ఉండాలని కష్టపడి చదివితేనే మంచి స్థాయికి పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామన్నారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించి ఇప్పుడు విద్యారంగంలో వారి సేవలను అందిస్తూ విద్యార్థులకు అండగా ఉంటూ పోటీ పరీక్షల పుస్తకాలను అందించిన డాక్టర్ బిఎన్‌రెడ్డినీ, ఉపకులపతి అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వరప్రసాద్, కామర్స్ బిజినెస్‌మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హరికాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాఫర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి, సోషల్ సైన్సస్ డీన్ డాక్టర్ సుజాత, వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

# రైతు వ్యవసాయ పొలం బాటలో విద్యుత్ శాఖ అధికారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం లోని రేకొండ, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌కో శాఖ అధికారులు గురువారం రోజున రైతు పొలం బాట కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పొలాలను సందర్శించారు. విద్యుత్ వినియోగం, వాడకం, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తగు అవగాహన కల్పించారు. ఇట్టి రైతు పొలం బాట కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ కరీంనగర్ పోటు విజేందర్ రెడ్డి, ఏడీఈ శీలం ప్రశాంత, చిగురుమామిడి, ఇందుర్తి సెక్షన్‌ల పరిధి ఏఈలు రాజిరెడ్డి, ప్రకాశం, విద్యుత్ శాఖ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు నిత్యం ఎదుర్కొంటున్న వివిధ విద్యుత్ సమస్యలను అధికారుల ముందు రైతు దుడ్డెల లక్ష్మినారాయణ ఏకరువు పెట్టారు.



# క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

- ఓటమి గెలుపుకు నాంది

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

క్రీడాకారులకు మౌలిక వసతులతో పాటు వారి ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ మినీ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,అదనపు కలెక్టర్ రాంబాబు,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,అనంతరం వివిధ విభాగాల్లో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఫేర్‌ను సందర్శించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని,గెలుపు ఓటములు సహజమని,వివేకానంద మినీ స్టేడియంలో వివేకానంద విగ్రహం సొంత డబ్బులతో ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.విద్యార్థులు మొబైల్



ఫోన్‌లకు పరిమితం అవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులకు సఫాయి మిత్ర కార్డుల పంపిణీ

## తహశీల్దార్ ముద్దసాని రమేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో పనిచేస్తున్న పంచాయితీ పారిశుధ్య కార్మికులకు సఫాయి మిత్ర కార్డులను గురువారం రోజున సుందరగిరి, బొమ్మనపల్లి గ్రామాల్లో తహశీల్దార్ ముద్దసాని రమేష్ అందజేశారు. వీరు మాట్లడుతూ గ్రామాల పారిశుధ్యం, పరిశుభ్రతలో సఫాయి కార్మికుల పాత్ర గొప్పది అని, మీరు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని తహశీల్దార్ అన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్మికులందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సేఫ్టీ కిట్స్‌తో బాటు హెల్త్ మానిటరింగ్ బుక్స్ కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్ డా: గిరిజశ్రీ, పంచాయితీ కార్యదర్శులు మంజుల, రమణారెడ్డి, ఏఎన్ఎం ధనలక్ష్మి, స్వరూప, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ పౌరుషాన్ని, పోరటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :



కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజర్ కమీషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టెస్టింగ్ క్యాంపులో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించారని పాఠశాల ప్రాధానోపాధ్యాయులు బాలాజీ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ నెల 19 నుండి 25వరకు పెద్దపల్లి జిల్లాలోని, గోదావరిఖని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్, కరీంనగర్ జిల్లాలోని చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టెస్టింగ్ క్యాంపులో 7, 8 తరగుతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 13 స్కౌట్స్, 6 గైడ్స్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర అత్యున్నత పురస్కారమైన రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించారనీ తెలిపారు. ఈ ప్రతిభ పురస్కారాలను త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే అభినందన సభలో అందుకోనున్నారనీ చెప్పారు. రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌ని, స్కౌట్స్ మాస్టర్లను పారమిత విద్యాసంస్థల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. రాజ్యపురస్కార అవార్డుకు అర్హత సాధించిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌ని పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్‌రావు, వి.యు.యం. ప్రసాద్, టి.ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, స్కౌట్స్ మరియు గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్‌లు అభినందించారు.

## చుక్క రామయ్య పాఠశాలలో గోమాత ప్రదక్షణలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ చుక్క రామయ్య పాఠశాల యందు దాదాపుగా 200 విద్యార్థులచే పరీక్షల ముందు గోమాత చుట్టూ ప్రదక్షిణలు చేయించి గోమాత ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.పిల్లలకు గోమాత గొప్పతనం గూర్చి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు యాజమాన్యం పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక

## గంగిపల్లిలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

## రజకసంఘం మండల నాయకులు ముక్కెర సతీష్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

వీరనారి చాకిలి చిట్యాల ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తికి ప్రతీక అని మండల రజక సంఘం నాయకుడు, గంగిపల్లి గ్రామ మడేలమ్మ యూత్ అధ్యక్షుడు ముక్కెర సతీష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో గ్రామరజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ముక్కెర సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మన అందరికీ ఆదర్శం అన్నారు. చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేపట్టిన వీరవనిత అని కొనియాడారు. దొరల అణిచివేతపై ఉద్యమాన్ని చేపట్టారని తెలిపారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువను చాటిచెప్పిన మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి



ఐలమ్మ అన్నారు. దొరల గడులను కొల్లగొట్టడమే కాకుండా, అక్రమంగా సంపాదించిన ఎకరాల భూమిని పేదప్రజలకు పంపిణీచేసిన గొప్ప మహిళ చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె అశయాలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఎర్ర అంజి, రాచర్ల రాజయ్య, సాయి, శ్రీనివాస్, సాగర్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న పోలీసులు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఒక పేద కుటుంబంలోని కుటుంబ పెద్ద మృతి చెందితే ఆపదలో మేమున్నామంటూ హుజురాబాద్ పోలీసులు పెద్ద మనసుతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో కోట లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందితే ఆ కుటుంబానికి అంత్యక్రియలకు కూడా డబ్బు లేకపోతే విరాళాలతో అంత్యక్రియలు జరిగిన సంగతి తెలిసిందే. పత్రికల ద్వారా విషయం తెలుసుకున్న హుజురాబాద్ పోలీసులు కూడా మేమున్నాం అంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుటుంబానికి నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ... లక్ష్మణ్ ఘటన తమను చాలా బాధకు గురి



చేసిందని అన్నారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని, వారి పిల్లల చదువుకు పోలీసుల తరపున సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ జి. తిరుమల్ గౌడ్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య, నీటి సరఫరా కార్మికులకు, కార్యాలయ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు,




డాక్టర్ జరీనా, డాక్టర్ స్నిగ్ధ, ఏఎన్ఎం విజయ లక్ష్మి, కృష్ణ కుమారి, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ సత్యం, వార్డు అధికారులు, సానిటరి జవాన్లు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి,ఎయిడ్స్,సుఖి వ్యాధుల పై ర్యాలీ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలో ఐసిటిసి కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధుల పై ర్యాలీ నిర్వహించారు. ఏరియా హస్పటల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నర్సింగ్, ల్యాబ్ సిబ్బంది ఎయిడ్స్ నివారణ పై కరపత్రాలు, ప్లకార్డులు ప్రదర్శించారు. ఎయిడ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరియా హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... హెచ్ఐవి తో బాధపడే ప్రతి ఒక్కరు విధిగా ఏఆర్టి మందులు వాడాలని కోరారు. హుజురాబాద్ ఏరియా హస్పటల్ లో ఏఆర్టి మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఏఆర్టి మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలం జీవించవచ్చున్నారు. హెచ్ఐవి సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1097




ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా హస్పటల్ ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఐసిటిసి సూపర్వైజర్ పిఆర్ శ్రీనివాస్, ఐసిటిఎస్ కౌన్సిలర్ బి. సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ ప్రశాంత్, ఎస్టి ఎస్‌లు దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, సులోచన, ఉమ, రవీందర్, భాస్కర్, శంకర్, నరేష్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఎంఈవో గా శ్రీనివాస్

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నూతన మండల విద్యాధికారిగా భూపతి శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సింగాపూర్ గ్రామ జడ్‌పిహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాస్ ను మండల విద్యాధికారిగా కేటాయిస్తూ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఆయన అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్, ప్రదీప్, సారాబుడ్ల మహేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి, బొరగాల తిరుమల, శోభారాణి, ఎంఆర్సీ సిబ్బంది గూండా రాజిరెడ్డి, అమరేందర్ గౌడ్, రవిబాబు, దామోదర చారి, జ్యోతి, మధు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## పచ్చునూరులో ఉచిత వైద్యశిభిరం

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పచ్చునూరు గ్రామంలో సేవా మహాయజ్ఞం వికాసిత్ భారత్ లక్ష్యం కార్యక్రమంలో భాగంగా గురువారం చల్మెడ ఆనందరావు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. వైద్యులు శరన్‌సాయి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్మెడ ఆనందరావు వైద్యధికారులు డాక్టర్ శరణ్‌సాయి, బత్తిని అనిల్‌గౌడ్, బయ్యపు సాయికృష్ణారెడ్డి, శ్రీకాంత్‌నాయక్, ఇస్లావత్ రాహుల్, కంది రాజిరెడ్డి, కూరాకుల రాజు, పిట్టల సంతు, బీజేపీ కర్యాకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆది హఠాన్మరణంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి విచారం

*మానకొండూర్, ప్రభాతవార్త :*

హదరాబాద్ బ్యూరో చీఫ్, సీనియర్ జర్నలిస్టు ఆదినారాయణ హఠాన్మరణంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మీడియా రంగంలో ఎంతో అనుభవం, నిబద్ధత కల ఆదినారాయణ మరణం బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని



ఆదేవుడిని ప్రార్థిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కమలాపూర్ లో సెప్టెంబర్ 30న ఉచిత మెగా హెల్త్ క్యాంప్

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ లో డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈనెల 30వ తేదిన ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు కమలాపూర్ కొత్త బస్టాండ్ ఆవరణ యందు మెగా హెల్త్ క్యాంపు పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడునని డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ హెల్త్ క్యాంపు నందు ఉచితంగా సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడునని, ఉచిత మందులు, రక్త పరీక్షలు, షుగర్, బిపి తనిఖీలు, ఈసిజీ, 2డి ఎకో పరీక్షలు నిర్వహించబడునని, ఈ హెల్త్ క్యాంపుకు డాక్టర్ సంధ్యారాణి (ఎండి డిజీఓ, గైనకాలజిస్ట్), డాక్టర్ వెంకట్ రెడ్డి (ఆర్ఎంఓ), డాక్టర్ అనిల్ కుమార్ (కార్డియాలజి), డాక్టర్ అశోక్ కుమార్ (జనరల్ ఫిజిషియన్) డా. రణధీర్ (ఆర్థోపెడిస్ట్), డా. అభిజన్ (పల్మనాలజిస్ట్), డా. జన్ను మార్టిన్ (బిడిఎస్, డెంటిస్ట్), డా. పొన్నం శ్రీనివాస్(ఎండి, డెంటల్ స్పెషలిస్ట్), భద్రకాళి (దంత వైద్య నిపుణులు) సిబ్బంది పాల్గొననున్నారని తెలిపారు. కావున మండల ప్రజలు, స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారి ఐలమ్మ

గోదావరిఖని, ప్రభాతవార్త.



భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం కొంగు నడుముకు చుట్టి ఆత్మ గౌరవ ప్రతీక ఎగురవేసి దొరల అహంకారానికి వ్యతిరేకంగా పోరాటం చేసి సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు, రజక టేలా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు. గోదావరిఖని పట్టణ రజక టేలా అసోసియేషన్ అధ్యక్షులు బండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం చాకలి ఐలమ్మ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పెండ్యాల మహేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం గర్వించదగ్గ విషయమని, ట్యాంక్ బండ్‌పై ఐలమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం సంతోషకరమని, రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రజక అభివృద్ధి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని కోరారు. కొండపర్తి సంజీవ్, బండి లక్ష్మణ్, రాగుల రమేష్, వడ్లూరి దేవయ్య, పైడి రాజయ్య, దావనపల్లి రాజేశం, దుర్గాప్రసాద్, ముక్కెర శ్రీనివాస్, పసునూటి సంపత్, తోటపల్లి శ్రీనివాస్, నాంపల్లి సమ్మయ్య, నగునూరి రాజేశం, రామడుగు రాములు తదితరులున్నారు.

# సిబిఐచే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సిఎంపిఎఫ్‌లో జరిగిన 1000 కోట్ల కుంభకోణంపై సిబిఐచే విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంపిఎఫ్‌కు సంబంధించిన సొమ్మును సిఎంపిఎఫ్ ట్రస్ట్‌లో జమా చేయాలని, సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సాధించిన వాస్తవ లాభాలు 4701 కోట్ల నుంచి 33శాతం వాటాగా 1551.34 కోట్ల రూపాయలను కార్మికులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు



మాదాసి రవీందర్, వడ్డెపల్లి కుమారస్వామి, ప్రమోద్ కాషల్, అరుకాల ప్రసాద్, రౌతు రమేష్, కర్రావుల మహేష్, యాదగిరి నరేష్, అబ్బోజు శివాజీ, కె.నరసయ్య, మోసం మల్లికార్జున్, దొరిసేటి శంకర్, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, చేపూరి నాగేశ్వర రావు తదితరులున్నారు.

# చాకలి ఐలమ్మ పోరాడిన తీరు అందరికీ ఆదర్శం

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మొక్కవోని ధైర్యంతో పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్‌లకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ఎదురించి పోరాడిన తీరు అందరికీ ఆదర్శమని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్‌లో గురువారం చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని, మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ వీరవనిత చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని పెద్దపల్లిలో ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీకి రజక సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొద్దుపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బొద్దుపల్లి రామ్మూర్తి, సాదరాజు రమేష్, బొద్దుపల్లి అశోక్, రమేష్, దొడ్డుపల్లి జగదీష్, కొత్తపల్లి శంకర్, కంది సతీష్, బొద్దుపల్లి లక్ష్మణ్, గుడి కందుల మల్లయ్య, శ్రీనివాస్, కంది మారయ్య,



పావునూరి లక్ష్మణ్, బొద్దుపల్లి మొండయ్య, బొద్దుపల్లి కృష్ణ, చిట్టి శ్రీనివాస్, ముత్తూనూరి మల్లికార్జున్, ఎలబోతారం మొగిలి, ముక్కెర లక్ష్మయ్య, బొద్దుపల్లి తిరుపతి, రవి, గుడికందుల శ్రీనివాస్, బొద్దుపల్లి కుమారస్వామి, సంపత్, వెంకటేశం తదితరులున్నారు.

# చాకలి ఐలమ్మ తెగువ స్ఫూర్తి దాయకం

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ ప్రస్తుత సమాజానికి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమని పలువురు వక్తలు అన్నారు. ఎఫ్‌సిఐ గేట్ మద్దెలేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలను స్థానిక ఎఫ్‌సిఐ గేట్ వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలడుగు కనకయ్య మాట్లాడారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగునూరు కనకయ్య, పున్నం కుమార్, బొద్దుపల్లి నారాయణ, రాపాల మల్లయ్య, భూమయ్య, సీపల్లి కొమురయ్య, నేరెళ్ల ఆశ, పొట్ల చెల్ల మల్లక్క, దురిసెట్టి శ్రీనివాస్, చిలుబోయిన రాజ్‌కుమార్, ఆడేపు రాజేశం, బోర్ల శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, కస్తూరి శంకర్, బొట్ల స్వామి, కిష్టస్వామి, బొట్ల పోశం, మేకల రామస్వామి, దబ్బెట శ్రీనివాస్ తదితరులున్నారు.

# నేడు జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎంఎస్ అనుబంధ అఖిల భారతీయ ఖధన్ మజ్దూర్ పిలుపు మేరకు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో నేడు ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో ఉన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సమ్మె తాత్కాలికంగా వాయిదా

**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర విద్యా శాఖ అధికారులు సమ్మెను వాయిదా వేసుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు దసరా 15 నుంచి జరగాల్సిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎఐటియుసి సత్యనారాయణ రెడ్డి భవన్‌లో తెలంగాణ మధ్యాహ్న భోజన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంకు రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ పవన్ అధ్యక్షత వహించారు. ఎఐటియుసి జాతీయ అధ్యక్షురాలు బివి విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం జరిగింది. సమావేశంలో సమస్యలు పరిష్కరించకపోగా, స్వచ్ఛంద సంస్థలైన హరే రామ హరే కృష్ణ లాంటి సంస్థకు రానున్న రోజుల్లో పనులు కట్టబెట్టేందుకు మాట్లాడారని,ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా ఉన్నందున సమ్మెకు నోటీసులు ఇచ్చామని, విద్యా శాఖ విజ్ఞప్తి మేరకు ప్రస్తుతం వాయిదా వేశామని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రభుత్వం 10వేల రూపాయల గౌరవ వేతనం పెంచకుంటే నూతన సంవత్సరం జనవరి 1 నుంచినిరవధిక సమ్మెకు పోతామని ఆయన చెప్పారు.

## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అంతర్గాం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# టిబిజికెఎస్ నేతల సంతకాల సేకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాటాలో చేసిన అన్యాయాన్ని ఖండిస్తూ టిబిజికెఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆర్జీ 1 పరిధిలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. కార్మికుల మనోభావాలను, ఆవేదనను, ఆర్థిక అవసరాలను గమనించి 796 కోట్ల రూపాయలకు బదులు 1550 కోట్ల లాభాల నుంచి 33శాతంను వాటాగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, రాజ్‌కుమార్, రాజేశం, జోసెఫ్, శ్రావణ్, కోటి లింగం, సారయ్య నాయక్ తదితరులున్నారు.

# ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీహర్ష సూచించారు. జిల్లా కేంద్రంలోని అమర్ నగర్‌లో గల జడ్పీహెచ్ఎస్‌లోని అంగన్‌వాడీ 4వ కేంద్రంలో గురువారం పిల్లలకు ఎస్ఎస్ఎఫ్‌పి, ఎస్ఎఎం, ఎంఎఎం ఆధ్వర్యంలో హైట్, వెయిట్, వారికి ఆరోగ్య పరీక్షలను డాక్టర్ శ్రీహర్ష సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్ మెహరున్నిసా, రేఖ, శ్రీదేవి, ఎఎన్ఎం సునీత, ఆశ వర్కర్ రాజమణి, పిల్లల తల్లులున్నారు.

# సిసిఎంబిని సందర్శించిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




హైదరాబాద్ హబ్సి గూడలో సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) ప్రారంభోత్సవం సందర్భంగా పెద్దపల్లి గాయత్రి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు డిఎన్ఎ, ఫింగర్ ప్రింటింగ్, డిఎన్ఎ సిక్వ్యాన్సింగ్, జినోమిక్స్, మ్యుటేషన్స్, స్పెక్ట్రోస్కోపి పరిశోధనల గురించి అవగాహన పొందారు. గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇలాంటి సందర్శనలు చేయడం ద్వారా వారిలో నైపుణ్యత, సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. అధ్యాపకులు రాజు, ఆమని, స్పందన, విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నాన్ కమాండ్ ఏరియాకు మహర్దశ

- రైతన్నల దశబ్దాల కల నేరవేరనున్న వేల
- సాగులోకి **26,484** ఎకరాలు
- ఓటి -**2** ద్వారా **12,905** ఎకరాల సాగు
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి నియోజకవర్గంలోని రైతన్నలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కళ నేడు నెరవేరనుంది నియోజకవర్గంలోని నాన్ కమాండ్ ఏరియాకు తూముల ఏర్పాటుతో మహర్దశ పట్టనుంది. నియోజకవర్గంలో నాలుగు తూముల నిర్మాణానికి ప్రభుత్వం 248 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అన్నదాతలు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో నేడు చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్‌లో ఓటి -2 ద్వారా తూము నిర్మాణ పనులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించనున్నారు. నాలుగు తూముల నిర్మాణాలు పూర్తి అయితే 26,484 ఎకరాల సాగు లోకి వచ్చే అవకాశం ఉంది. మోతె ఓటి-2 ద్వారా తూము నిర్మాణం పూర్తి అయితే 12905 ఎకరాల సాగుభూమి అన్నదాతలకు అందుబాటులోకి రానుంది. ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామములో 517.15 ఎకరాలు, చిట్యాలపల్లిలో 1578.94 ఎకరాలు, చొప్పదండిలో 1494.59 ఎకరాలు, గుమ్లాపూర్‌లో 2462.55 ఎకరాలు, కాట్నపల్లిలో 2871.66 ఎకరాలు, కొలిమికుంటలో 94.85 ఎకరాలు, కొనేరుపల్లిలో 51.32 ఎకరాలు, రాగంపేటలో 355.65 ఎకరాలు, రుక్మాపూర్‌లో 151.09 ఎకరాలు, రామడుగు మండల పరిధిలోని దత్తోజిపేటలో 34.02 ఎకరాలు, కోరటపల్లిలో 500.08 ఎకరాలు, లక్ష్మీపూర్‌లో 676.00 ఎకరాలు, మోతే లో 463.52 ఎకరాలు, రామడుగులో 242.73 ఎకరాలు, రుద్రారంలో 1409.20 ఎకరాలు, షానగర్‌లో 1.57 ఎకరాలు సాగులోకి రానుంది. మొత్తం ఆయా గ్రామాలలో 12905 ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉన్నది. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్, సాంబయ్యపల్లి, కాట్నపల్లి గ్రామాల రైతులు గతంలో తమకు సాగునీరు కల్పించాలని ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో మేడిపల్లి సత్యం అన్నదాతకు ఆరోజే హామీ ఇచ్చారు. హామీ మేరకు నేడు శాసన సభ్యులు మేడిపల్లి సత్యం తూము నిర్మాణానికి భూమి పూజ చేయడంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

## లక్ష్మణ్ బాపుజీ సేవలు మరువలేనివి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**పెగడపల్లి- ప్రభాతవార్త :** లక్ష్మణ్ బాపుజీ సేవలు మరువలేనివి అని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. సుద్దపల్లి గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహన్ని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డితో కలిసి గురువారం అవిష్కరించారు. ఈ సందర్బంగా విప్ మాట్లాడుతూ లక్ష్మణ్ బాపుజీ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాక్షించారని, మంత్రి పదవిని కూడ తృణప్రాయంగా వదిలిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపడమే బాపూజీకి మనం అందించే ఘన నివాళి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారిగా అధికారికంగా బాపుజీ జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. సుద్దపల్లిలో బోర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ రవీంధర్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, నాయకులు తాటిపర్తి శోభ రాణి, సింగసాని విజయ లక్ష్మీ స్వామి, పూసాల తిరుపతి, సంది మల్లారెడ్డి, కడారి తిరుపతి, సత్యనారయణ రెడ్డి, చెట్ల కిషన్, అంజయ్య, మద్దెల సుధీర్, సుంకె దుర్గ ప్రసాద్, దీకొండ మహేంధర్ కార్యదర్శి నదీమ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పెగడపల్లి- ప్రభాతవార్త :

పెగడపల్లి మండల రజక సంఘం అధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ వారవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేంధర్, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, రజక సంఘం నాయకులు మంద సత్తయ్య, కొత్తకొండ శ్రీనివాస్, ఒడ్నాల జితేంధర్, రాజు, సంతోష్, పోచంపెల్లి శ్రీనివాస్, అంజయ్య, వనపర్తి మల్లేశం, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు

- ఎసిపి ఉపేందర్



**చొప్పదండి ప్రభాతవార్త:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎసిపి ఉపేందర్, సిఐలు క్రిష్ణమూర్తి, ప్రకాష్‌గౌడ్‌లు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని మంచి మార్గంలో ప్రయాణిస్తేనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. గంజాయి పెంచడం గాని రవాణ చేయడం గాని చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. కఠినమైన శిక్షలు అమలు చేస్తామని అన్నారు ఈ సందర్బంగా పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ఇస్తూ విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష, సైనిక్ స్కూల్ డైరెక్టర్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కళాహసి, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటిలో కుక్కల బెడద

- భయాభ్రాంతులకు గురి అవుతున్న ప్రజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపాలిటిలో కుక్కల బెడద రోజు రోజుకు పెరిగిపోతుంది. వీదుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ పలువురిని కరుస్తుండడంతో ప్రజలు భయాభ్రాంతులకు గురి అవుతున్నారు. కుక్కలు పది నుండి ఇరవై వరకు గుంపుగా వస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వేనుకాల వెంబడిస్తూ వారిని భయాభ్రాంతులకు గురి చేయడంతో వారు అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. మరికొన్ని కుక్కలు రోడ్డు డివైడర్‌పైన నిల్చోని ఉండి కాళినడకన, వాహనాలపై వెళ్తున్న వారిపైన అమంతం దూకుతున్నాయి. దీనితో వారు క్షతగాత్రులు అవుతున్నారు. చిన్న పిల్లలను కూడా కాటు వేస్తున్నాయి. తక్షణమే మున్సిపాలిటి అధికారులు చర్యలు తీసుకుని కుక్కల బారీ నుండి కాపాడాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో వీరనారి చకలి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులువార్డు ఆఫీసర్లు నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మహేశుని మల్లేశం, రాజన్నల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపాలిటి పరిధిలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలో నివాసం ఉంటున్న బుర్ర రాజు గత నెలరోజుల క్రిందట అనారోగ్యంతో మృతిచెందగా అ కుటుంబం వీదిన పడే పరిస్థితి ఏర్పడగా తుడి లచ్చన్న నేనున్నాని ఆ కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థిక చేయూతను అందజేశారు. ఈ మేరకు గంగాదర మండల పరిధిలోని మల్లాపూర్‌గ్రామానికి చెందిన సామాజిక వేత్త తుడి లచ్చన్న స్పందించి పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్బంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి శ్రీదర్, బత్తుల లక్ష్మీనారాయణ, మనోహర్, రాజశేఖర్, పెద్ది మహేష్, బొంగొని రాజు, కర్ర కాంతం, సంపత్, తిరుపతి, చారి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ట్రస్మా రాష్ట్ర గౌరవ అద్యక్షులు యాదగిరి శేఖర్రావు ఆద్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక మిని హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు విద్యారంగంలో విశిష్ట సేవలను అందించిన సిద్దార్థ ఉపాధ్యాయులు సుజాత సరోజనలను ఘనంగా సన్మానించి మెమోంటో బహుకరించి ప్రశాంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినంచించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 25ను రద్దు చేయాలి

**- డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం**

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 25ను తీసుకు వచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందని, వెంటనే రద్దు చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం అన్నారు. వేములవాడ రూరల్, అర్బన్ డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 25 ప్రకారం 1-10 మంది పిల్లలు ఉంటే ఒకే ఉపాధ్యాయుడు పని చేయాలని, ఈ జీవో ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉంటాడని అన్నారు. ఉపాధ్యాయులు బోధన చేయాలంటే ఎలా సాధ్యమవుతుందని, ఇది చాలా అన్యాయమని, ఈ విధానం ద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులను పాఠశాలకు దూరం చేయడమే అవుతుందని తెలిపారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈ జీవోను రద్దు పరుస్తూ, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని అన్నారు. 40 మంది కంటే ఎక్కువ పిల్లలున్న ప్రాథమిక పాఠశాలలో ఒక పిఎస్ హెచ్ఎం నలుగురు ఉపాధ్యాయులు ఉండాలని, ఆ విధంగా ఉన్నప్పుడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించగలమని అన్నారు. ఆ విధంగా ఉన్నప్పుడే ప్రాథమిక విద్య అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేయాలని, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విద్య హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంగ తిరుపతి, రాష్ట్ర కౌన్సెలర్ ఎం.చక్రపాణి, మండల ప్రధాన బాధ్యులు ఎం.దశరథం, దేశెట్టి మల్లేశం, శ్రీనివాస్ యాదవ్, విష్ణు ప్రసాద్, తిరుపతి తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఎన్నిక

**- అధ్యక్షునిగా మహమ్మద్ రఫీక్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మహమ్మద్ రఫీక్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా తాండ్రయాల తిరుపతి, దుర్గం మహేష్, ప్రధాన కార్యదర్శిగా రంగు అనిల్ గౌడ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి, నిర్మాతల సమస్యల పరిష్కారంకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. నూతన ఫోక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ కార్యవర్గంకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక కులస్తులు పాల్గొన్నారు.

## చందుర్తిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతోపాటు మాజీ ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టె ప్రభాకర్, బత్తుల కమలాకర్, నర్సయ్య తదితరులున్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంఈఓలకు ఘన సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల విద్య వనరుల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల విద్యాధికారులుగా బాధ్యతలు చేపట్టిన ఒరుగంటి వినయ్ కుమార్, రామకృష్ణలను చందుర్తి మండల పిఆర్‌టియు టిఎస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ చందుర్తి, రుద్రంగి మండలాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తామని, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల సమన్వయంతో, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల ప్రగతిని, పదవ తరగతి ఫలితాలలో అగ్రస్థానంగా జిల్లాల్లో ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, చందుర్తి మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస చారి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు చిట్నేని శ్రీకాంత్ రావు, కైరి లింగయ్య, పల్లవేని రమేష్, జువ్వాడి అనిల్ కుమార్, ఏరువ రమేష్, కపిల్ల నరేష్, రాకం రవి తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన బుట్ట రెడ్డి సంజీవ రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 37,500 రూపాయల చెక్కును గురువారం మండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కు పద్మ మల్లారెడ్డి, ఏనుగుల లచ్చి రెడ్డి, కటకం మల్లేశం సంజీవ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, కుమ్మరి స్వామి, కటకం చంద్రయ్య, మౌలానా, మహేష్ తదితరులున్నారు.

## మండల ఎంఈవో గా లక్ష్మీనారాయణ

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం నూతన ఎంఈవో గా లక్ష్మీనారాయణ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో మండలంలోని తాడికల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఎంఈవో మాట్లాడుతూ.... మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణుకుమార్, సుభాష్, రమేష్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జనోద్ధరణకు ఎనలేని కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్

వీణవంక, ప్రభాత వార్త:



స్వర్గీయ, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశంలోని దళిత జనోద్ధరణకు ఎనలేని కృషి చేసిన మహనీయుడని సింగిల్ విండో చైర్మన్ మావురపు భాస్కర్ రెడ్డి కొనియాడారు. గురువారం వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని ఎస్‌సి కాలనీలో మాజీ ఉప సర్పంచ్ ఊట్ల దేవయ్య జగ్జీవన్ రామ్ విగ్రహ దాత ఆయన ఆధ్వర్యంలో గురువారం విగ్రహ ఆవిష్కరణ ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా వీణవంక మండల సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డిలు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆయన రైతు కుటుంబం నుండి ఎదిగి దేశ చట్టసభల్లో 30 సంవత్సరాల కాలంలో రక్షణ, కార్మిక, హోం, వ్యవసాయ శాఖలతో పాటు దేశ ఉప ప్రధానిగా దళిత, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తిరెడ్డి కాంతా రెడ్డి, మాజీ వార్డు మెంబర్ కొయ్యడ జాను, సంఘ నాయకులు ఊట్ల అశోక్, కాశపాక లూనా తో పాటు విగ్రహ కమిటీ సభ్యులు, యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన సతీష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం కుటుంబ సభ్యుల బంధువుల ద్వారా సమాచారం అందుకున్న అదే మండలంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బిక్షపతి, ఆర్యవైశ్య నాయకుడు కిరణ్, ఎండి. షాబొద్దీన్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు గోనెల సమ్మయ్యలు బొంతుపల్లి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.



# వీరనారి చాకలి ఐలమ్మకు కాంగ్రెస్ నాయకుల నివాళులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



రజాకార్లను ఎదుర్కొనటానికి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరనారి చాకలి ఐలమ్మ అని ఆమె చూపిన తెగువ మరువలేనిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిజాంనిరంకుశ పాలన నుండి విముక్తి కోసం చేస్తున్న పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ మరువలేనిదన్నారు. చాకలి ఐలమ్మ మహిళా జాతికి ఆదర్శనీయ మన్నారు. ఈ కార క్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెం ద్రు రమసురేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, జిలా బిసిసెల్ ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, గుండా రాజు, మంథని సత్యం, కాసిపేట బాపు, సాధుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ఆద్వర్యంలో...

చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం బిఆర్ఎస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీపాదచౌక్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలామాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, కౌన్సిలర్ కాయిత సమ్మయ్య, మాజీ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, నాయకులు గొబ్బూరి వంశీ, కనవేన శ్రీనివాస్, ఆపిఫ్, రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, పోతరాజు సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఆరోగ్య సేవలు అందించటమే బిజెపి లక్ష్యం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్‌రెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

పేదవారికి ఆరోగ్యపరంగా సేవలు అందించాలనే సంకల్పంతో బిజెపి పార్టీ ఆద్వర్యంలో సేవారక్ష కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్‌క్యాంపును నిర్వహించటం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు చందపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక రేనే ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మహానీయుల ఆశయసాదన కోసం బిజెపి నిరంతరం కృషిచేస్తుందని అదేవిదంగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో హెల్త్‌క్యాంపులను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఉచితవైద్య శిబిరంలో 130మంది ఆరోగ్యపరీక్షలు చేయించుకున్నారు.



కాగా ఈ శిబిరంలో డాక్టర్ సుధీర్, డాక్టర్ లక్ష్మినారాయణతో పాటు బిజెపి నాయకులు నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ముత్తారం ఎపిఎంగా శైలజ శాంతి


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఎపిఎంగా శైలజ శాంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన ఎపిఎం పద్మ కమాన్‌పూర్ మండలానికి బదిలీ కాగా, కమాన్‌పూర్‌లో ఎంపిఎంగా పని చేస్తున్న శైలజ శాంతిని ఉన్నతాధికారులు ముత్తారం ఎపిఎంగా బదిలీ చేశారు. దీంతో ఆమె బాధ్యతలను చేపట్టారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ..... భూమికోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొని తెలంగాణ మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. నాటి దొరల గడీలకు దీటుగా ఆమె పోరాడిందని, నేటి మహిళలు వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంఘం నాయకులు రామడుగు వెంకటేష్, ఎస్సి కుల సంఘం అధ్యక్షులు కొండ్ర లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ రాచర్ల రాజేశం, రజక సంఘం నాయకులు శాతల్ల కుమార్, మచ్చర్ల కిరణ్, పైడిపల్లి రమేష్, రామడుగు బుచ్చయ్య, మడికొండ మహేష్, రామడుగు శ్రావణ్, శ్రీనివాస్, శాతల్ల రాజశేఖర్, ఎలబోతారం శ్రావణ్, రామడుగు శ్రీనివాస్, శాతల్ల సురేష్, ఇతర సంఘాల నాయకులు రామినేని రాజేంద్ర ప్రసాద్, రాచర్ల రమేష్, రాచర్ల ఓదెలు, రాచర్ల సారయ్య, పసెట్ల సతీష్, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలను ప్రారంభించిన సిఐ సుబ్బారెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయంలో సిసి కెమెరాల ప్రారంభోత్సవానికి వచ్చిన సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి కి అలాగే స్థానిక ఎస్ఐ జి. అశోక్ రెడ్డికి ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ముదిరాజ్ సంఘం ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో సిఐ మాట్లాడుతూ... ఆలయాల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, మంచి ఆలోచనతో సంఘ సభ్యులు ఆలయ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా మంచిదని అన్నారు. . జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్లు రాయిళ్ళ రాజేశం ముదిరాజ్, పిట్టల సదయ్య ముదిరాజ్, బండి కుమార్ ముదిరాజ్, పిట్టల కొమురయ్య, జిల్లా మార్కెట్ కమిటి డైరెక్టర్ యాదగిరి, కిష్టయ్య, పెండం ఏకూలు ముదిరాజ్, దాసరి ఓదెలు ముదిరాజ్, నేదులు సమ్మయ్య ముదిరాజ్, రాయిల్ల ఓదెలు ముదిరాజ్, పిట్టల రామయ్య ముదిరాజ్, పెండెం లింగయ్య ముదిరాజ్, రాయిళ్ళ రమేష్ ముదిరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకున్ని ప్రభుత్వ విప్ పరామర్శ

పెగడపల్లి- ప్రభాతవార్త :



ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్‌ను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు ఆకుల విష్ణు. పూసాల తిరుపతి, కడారి తిరుపతి, చెట్ల కిషన్, దీకొండ మహేంధర్, కట్ల సత్తయ్య, శ్రీరామ్ అంజయ్య, తడగొండ తిరుపతి, నీరటి రాజేంధర్ తదితరులు ఉన్నారు.

# మంథని వార్త



# మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ సిబ్బందికి కార్మికులకు గురువారం గద్దలపల్లి పిహెచ్‌సి వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార క్రమంలో కార్మికులకు రక్తపరీక్షలు, బిపి,షుగర్ మొదలైన పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్లో ఎంటర్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడి డ, డాక్టర్ సృజన్‌తో పాటు కౌన్సిలర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి**

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెంగాణ సాయుధ పోరాట వీరనాడి చాకలి ఐలమ్మ అని ఆమె చూపిన తెగువ భావితరాలకు స్పూర్తిని నింపుతుందని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను చైర్‌పర్సన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా చాకలి ఐలమ్మ చి త్రపటానికి పూలామాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చూపిన తెగువ నేటి తరాల వారు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార క్రమంలో మున్సిపల్ ఇంఛార్జీ కమీషనర్ మనోహార్‌తో పాటు కౌన్సిలర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని దరియాపూర్ గ్రామానికి చెందిన దొమ్మటి శంకర్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా అతని కుటుంబానికి తోటి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వృత్తి రిత్యా ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే వాడని, ఆయన మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారనే విషయాన్ని తెలుసుకున్న వారు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిత్తుల శ్రీనివాస్, ప్రశాంత్, సతీష్, రాజ్‌కుమార్, మొగిలి, గట్టయ్య, కనకయ్య తదితరులున్నారు.

# తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో దిగ్గజం చాకలి ఐలమ్మ

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ స్వాతంత్ర్య పోరాటంలో దిగ్గజం, దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా నాటి నిజాం నిరాంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాధించుకున్న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కమలాపూర్ మండలంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... భూమికోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరులో పాల్గొని తెలంగాణ మహిళల వీరత్వాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి కొడపాక రవీందర్, కిసాన్ కార్యదర్శి వైనాల సాంబయ్య, అధ్యక్షులు మిరిపురి విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, ముప్పు కొమురయ్య, ఆవునూరి తిరుపతి, రవీందర్, చంద్రమౌళి, వైనాలు అయిలయ్య, కొలిపార్ సురేష్, రావుల కొమురయ్య, కొత్తకొండ సతీష్, సాంబయ్య, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిద పోరాటంలో పోరాడిన వీరా వనిత ఐలమ్మ

## సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ సాయిద పోరాటంలో పోరాడిన వీర నారి చాకలిఐలమ్మ అని మాజి మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే కేటిఆర్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ ఎంతో మంది మహిళలకు అదర్శంగా నిలిచిన మహిళ అని అన్నారు. అప్పటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన నాయకురాలు అని అన్నారు అమే సూర్పిని మహిళలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, మాజి జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మంచె శ్రీనివాస్, అక్కరాజు శ్రీనివాస్, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### - కాంగ్రెస్ అధ్వర్యంలో ...

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయిద పోరాటంలో పోరాడిన మొదటి మహిళ అని అన్నారు. ఎంతో మంది మహిళలకు అదర్శంగా నిలిచారిని అన్నారు. యెల్ల లక్ష్మినారయణ, గడ్డం నర్సయ్య, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ స్వరుపరెడ్డి, అకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, మల్లేశం, రమేష్.రవి, పిస్క మదు, తదితరులు పాల్గొన్నారు.

### - బిఆర్ఎస్ అధ్వర్యంలో

బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకుడు రమేష్ ,జిందం చక్రపాణి, మల్లేశం, విక్రమం, మంచె శ్రీనివాస్, పద్మ, మ్యాన రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### - సిపిఎం అధ్వర్యంలో ......

సిపిఎం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఐలమ్మ విగ్రహానికి ర్యాలీ నిర్వహించి జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పంతం రవి, కోడం రమణ, అన్నదాస్ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతిక చాకలి ఐలమ్మ

**- అదనపు ఎస్పి చంద్రయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతిక చాకలి ఐలమ్మ అని అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. గురువారం పోలీస్ శాఖ కార్యాలయంలో చాకిలి ఐలమ్మ చిత్రపటానికి అదనపు ఎస్పి చంద్రయ్య పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ బానిసత్వన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, రమేష్ కార్యాలయ సూపరింటెండెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష వరి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో పంటల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఎక్కువగా ఆశిస్తుంది. కావున రైతులు ప్లాంటమైసిన్ 0.2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచాకిరి చేసుకోవాలి. అలాగే కాండం కుళ్ళు నివారణకు 2జ5 గ్రాముల కార్బండిజం ప్లాస్ మాంకోజెల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అగ్గి తెగులు నివారణకు 0.6 గ్రాముల ట్రైసైక్లోజెల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఉన్నట్లయితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదని సూచించడం జరిగింది. ఏఈఓ శ్రీవాణి, రైతులు మేచినేని ఆనందరావు, తాజా మాజీ సర్పంచ్ సంతోష్‌రావు, సంధి సదానందం, ఒరుగంచి రవీంద్రరావు, కొత్త వెంకటేశం, మేకల అజయ్ పాల్గొన్నారు.

# జిల్లా మున్నూరుకాపుల సంక్షేమం అభివృద్ధికి కృషి చేస్తా

**మున్నూరుకాపు అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్**

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో గురువారం రోజున మండల శివారు ప్రారంభంలో మున్నూరు కాపు బీర్‌పూర్ మండల యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాగతం బోర్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘ అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో మున్నూరుకాపుల సంక్షేమం కోసం యువతకు చేయూత నివ్వడానికి మహిళలను ప్రోత్సహించడానికి రైతులకు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల మున్నూరుకాపు యువజన సంఘ అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మసర్తి శేఖర్, ఉపాద్యాక్షుడు గురునాథం నరేష్, కార్యదర్శి తాటి నాగరాజు, మాజీ ఎంపిపి మసర్తి రమేష్, గ్రామ సంఘ అధ్యక్షులు జగిశెట్టి శ్రీనివాస్, మరిపెల్లి శ్రీనివాస్, చీర్నేని శ్రీనివాస్, హరీష్, రాజేశం, రవి, చల్ల రాము, అప్పాల జలేంధర్, సైండ్ల శ్రీనివాస్, మసర్తి మహేష్, మ్యాడ జనార్ధన్, మహేష్, మహేంధర్, రమేష్, కొండ మల్లేష్, కొల్లూరి ప్రభాకర్, నూర వినోద్, చీర్నేని నగేష్, మధుకిరణ్, గణేష్, చుక్క శంకర్, రాజేష్, బీర్‌పూర్ మండల మున్నూరుకాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యాధికారికి సన్మానం

బీర్‌పూర్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సిరూప నాగభూషణం జిహెచ్ఎంటు జెడ్పిహెచ్ఎస్ నరసింహులపల్లి పిఆర్టీయుటిఎస్ బీర్‌పూర్ మండల శాఖ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.భాస్కర్‌రెడ్డి, కె.సత్యరాజ్, మండల అధ్యక్షుడు కుమారస్వామి, అసోసియేట్ అధ్యక్షులు నరేష్, బొమ్మకంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొని వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కుక్క, కోతి కాటు నివారణ పై అవగాహన

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో గురువారం మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, విద్యారులతో కుక్క, కోతి కాటు పై మండల వెటర్నరీ డాక్టర్ అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ఎంఈఓ అధికారి లక్ష్మినారాయణ హజరైన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ.... కుక్క, కోతి కాటు రక్తస్రావం కలిగిస్తే రక్తస్రావం ఆపడానికి శుభ్రమైన గుడ్డ లేదా గాజు గుడ్డను ఉపయోగించి సున్నితంగా ఒత్తిడి చేయండని, బ్యాక్టీరియాను తొలగించడానికి శుభ్రమైన నీరు లేదా శుభ్రమైన సెలైన్ ద్రావణంతో గాయాన్ని శుభ్రం చేయాలని, హైడ్రోజన్ పెరాక్సైడ్ లేదా ఆల్కహాల్ వాడటం మానుకోవాలని, ఎందుకంటే అవి గాయం మానడాన్ని ఆలస్యం చేస్తాయని, ఎసిటమైనోఫెన్ లేదా ఇబుప్రోఫెన్ వంటి నివారణలు నొప్పిని నిర్వహించడానికి, వాపును తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్ నివాసి గోలి చిన్నచంద్రయ్య నేత్రదానం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గోలి చిన్నచంద్రయ్య అనారోగ్యంతో మరణించగా, వారి బంధువు గోలి శ్రీకాంత్ గోలి నరేష్ నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. వారు ఒప్పుకోవడంతో ఎల్‌విపి టిఈసిహెచ్ఎన్ఐసిఐఎఎన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు గోలి వెంకట నర్సయ్య, గోలి రంగయ్య, జ్యోతి, కూతురు కుమ్మరికుంట పుష్ప-లింగయ్యలకు ఈ కార్యక్రమానికి సహకరించిన క్యాతం మల్లేశం లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారులు నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, చంద్రమౌళి, పృథ్వీరాజ్ అభినందనలు తెలిపారు.

# రైతులందరూ సహకార సంఘం సేవలు వినియోగించుకోవాలి

**- ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



రైతులందరూ సహకార సంఘం సేవలు వినియోగిం చుకోవాలని ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల సింగల్ విండో కార్యాలయంలో మహాజన సభ కార్యాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో రైతులకు మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారు. రైతులకు రుణాలు, ఎరువులు సకాలంలో అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నూతన ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రవీందర్ రావు, రాజయ్య, రాజిరెడ్డి, అనిల్ రెడ్డి, గణేష్ గౌడ్, బాలరాజు, మంద నారాయణ, ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిఈఓ అజయ్, ఆంజనేయులు, రాజయ్య, వెంకటేష్, సొసైటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులున్నారు.

# 27తో స్పాట్ అడ్మిషన్‌కు చివరి తేదీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

సిరిసిల్ల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 27 చివరి తేదీ అని కళాశాల ప్రిన్సిపల్ రెహానా ఇఫ్రాత్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ, బికామ్, ఎంబిజెడ్‌సి, ఎంపిసిఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని అడ్మిషన్ పొందాలను సూచించారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలకు ప్రతి ఒక్కరు స్ఫూర్తి తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయిధ ఉద్యమంలో ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని అన్నారు.తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని త్యాగాన్ని భావి తరాలకు అందించిన ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీమ్యానాయక్, సంక్షేమ అధికారి రాజమనోహర్, అయా శాఖ సిబ్బంది,రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# పోటీలలో జిల్లా విద్యార్థినుల ప్రదర్శన అద్భుతం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైక్వాండ్ పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గురూరం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఈ నెల 22న హైదరాబాద్‌లోని యూసుఫ్ గూడలో చీఫ్ ఆర్గనైజర్ సింధు తపస్వి ఇంటర్నేషనల్ క్రీడాకారిణి ఆధ్వర్యంలో జరిగిన మొదటి జాతీయ స్థాయి కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి 24 మంది బాలికలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరిలలో బాలికలు 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారని తెలిపారు. పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ హీరో సుమన్ తల్వార్, మంకీ ఫిస్ట్ కుంగ్ ఫూ మాస్టర్ జి.సతీష్, విద్యార్థినులు తదితరులున్నారు.



# అగ్ని వీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలి





- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అగ్నివీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్‌లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన భారత త్రివిధ దళాల్లో కీలకమైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్, అగ్నివీర్ వాయు నియామకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్నివీర్ వాయు నియామకాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ఎన్.సందీప్, ఎస్.కె.జైనాలు మాట్లాడుతూ ఇంటర్, డిప్లమా అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానం, దేశ సేవలో పాల్పంచుకునే అవకాశాలు, ఎయిర్ ఫోర్స్‌లో కెరీర్ అవకాశాలు, ఎంపిక విధానం, ప్రిపరేషన్ తదితర వివారాలు, ఇంటర్మీడియట్‌లోసైన్స్, నాన్ సైన్స్ సెబ్జెక్ట్‌ల వారు 50శాతం మార్కులతో ఉత్తీర్ణులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.మైత్రేయి, ఎన్.రామచంద్రా రెడ్డి, జి.రవీందర్ రెడ్డి, వివిధ కళాశాలల అధ్యాపకులు, వెయ్యి మందికి పైగా ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులున్నారు.

# రోడ్డును బాగు చేయించండి సారూ..!

- తహసీల్దార్ ను కలసిన రైతులు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** వర్షాలతో పాడైపోయిన రోడ్ ను బాగు చేయించండి సారూ అంటూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలోని పోగాకులపల్లె రైతులు గురువారం తహసీల్దార్ విజయ్‌కుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల రామకృష్ణ కాలనీకి వెళ్లే రోడ్డు గుంతల మయమైంది. మందు బస్తాలు వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలను తీసుకవెళ్లేందుకు,కూలీలను తరలించే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని రైతులు తహసీల్దార్ కు వివరించారు.గతంలో కూడా రోడ్ ఎన్నోసార్లు వర్షాలతాకిడికి చెడిపోయినప్పటికి రైతులే సొంత ఖర్చులతో మరమ్మత్తు చేసుకున్నట్లుగా తెలిపారు.వరికోతల తర్వాత కల్లాల నుండి ఐకెపి కేంద్రాలకు దాన్యాన్ని తరలించేందుకు అత్యఅవసర పరిస్థితుల దృష్ట్యా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు నాంపెల్లి అంజయ్య,సుగుర్తి జగదీశ్వరాచారి,బొంతల శ్రీనివాస్,మల్లయ్య,ముంజ రమేష్,అనిల్,గూళ్ల సంతోష్,పండుగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళా శక్తికి స్ఫూర్తి దాయకం వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదురించిన తీరు అందరికీ ఆదర్శం

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్‌లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో చాకలి ఐలమ్మ ఎదురించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కొనియాడారు. తెలంగాణ వీర వనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది కమిషనరేట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని, మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఇన్స్పెక్టర్లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 28న జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ అన్నారు. లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.స్వప్న రాణితో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జిల్లాలో ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్ అదాలత్ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోగించుకోవాలని, కక్షిదారులు తమ తమ కేసులను రాజీమార్గం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సుమారు 1400 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులున్నారు.

## పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగింపు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ ,లీడ్ బ్యాంకు మేనేజర్ ఆదేశానుసారం గురువారం ప్రభుత్వ పురాతన పాఠశాల యందు కెడిసిసి బ్యాంక్ జగిత్యాల బ్రాంచీ ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు.అనంతరం పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా నోటు బుక్కులు పెన్నులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జి.రామ్‌కుమార్,కెడిసిసి బ్యాంక్ జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ మోహిజ్ పాషా,ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్,బ్యాంక్ సిబ్బంది,జగిత్యాల ప్యాక్స్ సిఈవో/కార్యదర్శి గాజెంగి వేణు,అదనపు కార్యదర్శి బోయిని రాజేష్,సారంగాపూర్ ప్యాక్స్ సీఈవో/కార్యదర్శి శివకుమార్,కల్లెడ ప్యాక్స్ సిఈవో కార్యదర్శి జాజాల శేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

భీమారం,ప్రభాతవార్త :

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని ప్రజలు రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఐలమ్మ యొక్క స్ఫూర్తి నేటి మహిళా లోకానికి యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ మధ్యనే ఉస్మానియా మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరుని పెట్టినందున రజక సంఘ సభ్యులందరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ఉపాధ్యాక్షులు జబికుంట రమేష్,మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య,గ్రామ సభ్యులు భోగ నరేష్,సిహెచ్ నరసింహారావు,తోగేటి సత్యం,రజక సంఘ సభ్యులు,వల్లంపల్లి కెడిసిసి ఉపాధ్యాక్షులు గోపిడి మైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాధికారికి ఘన సన్మానం

భీమారం,ప్రభాతవార్త :

నూతనంగా ఏర్పడిన భీమారం మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మండల విద్యాధికారి (ఎంఇవో) పోస్టును కేటాయించడంతో తెలంగాణ విద్యాశాఖ అధికారికంగా ఉమ్మడి మేడిపల్లి మండలం నుండి భీమారం మండలంను వేరు చేయడం జరిగింది.భీమారం మండలానికి మొదటి మండల విద్యాధికారిగా మన్నెగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిఆర్టీయుటిఎస్ భీమారం మండల శాఖ తరపున మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించారు.అలాగే ఈ మధ్యే జగిత్యాల జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మన్నెగూడెం హైస్కూల్ ఉపాధ్యాయులు యండి సయిద్ పాషాను కూడా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ మండల అధ్యక్షుడు బర్ల గంగాధర్,ప్రధాన కార్యదర్శి గుంజేటి ప్రవీణ్‌కుమార్,అసోసియేట్ ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్,కార్యదర్శి గోలె శ్రీనివాస్,ప్రాథమిక సభ్యులు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

భీమారం,ప్రభాతవార్త :

వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పల్లి సతీష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ యాభై కిలోల బియ్యం అలాగే రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపేట రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకి 129వ జయంతి వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకి 129 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి,విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ నేటి తరం నాయకులకు,మహిళలకు,యువత,ఆమె యొక్క జీవితం స్ఫూర్తి దాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమం వెంకట్రావుపేట రజక సంఘం సభ్యులు,యువకులు,రాజకీయ నాయకులు,స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్‌కుమార్,మాజీ సర్పంచ్ భూమేష్‌గౌడ్,ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్,రజక సంఘం నాయకులు భూసరేకేష్,వెంకటేష్,మహేష్,గ్రామ పెద్దలు,నర్సయ్య,గంగాధర్,సంజీవ్,దీపక్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి పర్యావరణాన్ని కాపాడాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఒడెల కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఒడెల కుమార్ అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ నియంత్రణ పై భారీ ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ ను నిషేధిస్తాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేశారు. రైల్వే స్టేషన్ సమీపంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ బాటిల్లనూ చెత్త చెదారం తొలగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఒడెల కుమార్ మాట్లాడుతూ... నిత్య జీవితంలో భాగంగా మారిన ప్లాస్టిక్ ను ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులను అరికట్టాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి ప్రమాదకరంగా ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనం గడుపుదామని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి, రవీందర్, అధ్యాపకులు డాక్టర్ రాజ్ కుమార్, ఉమా కిరణ్, కిరణ్ కుమార్, డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ శ్రీనివాస్, అరుణ్ రాజ్, శ్రీనివాస్, సాయి, శ్రీకాంత్, ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిట్యాల ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ 129వ జయంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి ప్రదాత అని జయంతి, వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనలో మనం పాలు పంచుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఒక మహిళగా వీరనారిగా మహిళ లోకానికి స్ఫూర్తి ప్రధాతగా చాకలి ఐలమ్మ చిరస్మరణీయురాలిని వారి జీవితం పోరాట పటిమ నేటి మహిళా లోకానికి ఆదర్శం అని వారి ఆశయ సాధనలో మనమంతా ముందుకు వెళ్ళాలని అన్నారు. మహిళలు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించి నింగిలో సగం ఆకాశంలో సగం అన్నింటిలో సగం అని చెప్పడమే కాదు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, బిఎస్‌పి నాయకులు బొడ్డు రాజలింగం, కార్మికులు లింగంపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమె వీరత్వ పటిమను, ఆమె ఆశయాలను కొనసాగించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వ కొత్తపల్లి రవి, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బస్వయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ మోత్కూరి సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు సముద్రాల సంపత్, మేరుగు శ్రీనివాస్, అంతడపుల సతీష్, దేవునూరి కిష్టయ్య, గాజుల శ్రీనివాస్, బొంగోని అభిలాష్, వంగ బిక్షపతి, పిల్లి సమ్మయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి క్రాంతి కుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్, నాయకులు నాంపల్లి తిరుపతి, నేరెళ్ల సంతోష్, నాంపల్లి వెంకటేష్, దండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట నూతన విద్యాధికారికి ఘన సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న మంతెన హేమలత ని ఎస్టీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రజాక్ పాషా, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం మూర్తి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, జిల్లా నాయకులు శెట్టి రాజమౌళి, దేవునూరి రఘు, మండల అసోసియేట్ అధ్యక్షుడు మెడుదల నాగరాజు, నాయకులు కుర్ర సమ్మయ్య, లోకిని తిరుపతి, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు తీసుకున్న మండల విద్యాధికారి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడతామని కోరారు.

## 18 రోజుల సమ్మె ఫలితమే కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

పర్మినెంట్ కార్మికులతో సమానంగా అన్ని విభాగాలలో పని చేస్తున్న సింగరేణి లాభాల బాటలో నడవడానికి ప్రధాన భూమిక పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని 2022 సెప్టెంబర్ 9 నుంచి 26 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని డిపార్ట్‌మెంట్‌లలో జరిగిన సుదీర్ఘ ఐక్య సమ్మె ఫలితమే నేడు లాభాల వాటా నుంచి 5వేల రూపాయలు కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించారనే వాస్తవాన్ని గుర్తించాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ 1 కార్యదర్శి శనిగల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోట వెంకన్నలు అన్నారు. గురువారం వివిధ జోన్లలోజరిగిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు 22 జీవోను వెంటనే అమలు చేయాలని, సింగరేణి పర్మినెంట్ కార్మికులకు లాభాలలో 33శాతం అగ్రిమెంట్ అయితే వారితో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం మూడు శాతం అయినా అగ్రిమెంట్ కావాల్సి ఉండేనని, ఏదైనా పర్సంటేజ్‌లో అగ్రిమెంట్ అయితే కాంట్రాక్టు కార్మికులకు భవిష్యత్ హక్కు ఉండేదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొమురక్క, ఐలక్క, చందర్ రెడ్డి, లక్ష్మి, రమ, వరలక్ష్మి, సూరి, స్వరూప, విజయ, సారయ్య, సాయిలమ్మ, సంధ్య, తిరుపతి తదితరులున్నారు.

## ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు నేర చట్టాల సవరణ రద్దుకై, కాంట్రాక్, ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26వేలు రూపాయలు ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారంకై ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఈ నెల 30న ఛలో హైదరాబాద్ ఇంది పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆర్జీ 1 సిఎస్‌పి రైల్వే డిపార్ట్‌మెంట్ వద్ద ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ పోస్టర్ ఆవిష్కరించారు. ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ ధర్నాలో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర రవి కుమార్, ఎన్.రాజేందర్, జి.రాజు, కిష్టయ్య, చిన్నయ్య, వెంకటేష్, గాజుల రమేష్, ఎస్.క్రిష్ణ, శివ శంకర్, మధు, కనకయ్య తదితరులున్నారు.

## ఎంపిడీఓ, కార్యదర్శులను విధుల్లోకి తీసుకోవాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త

నల్గొండ జిల్లాలో ఇటీవల సస్పెన్షన్ చేయబడిన ఎంపిడీఓ, పంచాయితీ కార్యదర్శులను తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం రోజున మండల ఎంపిడీఓ ఎండీ ఖాజా మోయినుద్దీన్, పదిహేడు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడీఓ మాట్లాడుతూ అధికారులను, ఉద్యోగులను సస్పెన్షన్ చేయడం సరికాదని తప్పు పడుతూ, ప్రభుత్వ ఉద్యోగులను ఒత్తిడికి గురిచేయడం సరైంది కాదని, స్వేచ్ఛ వాతావరణంలో విధులు నిర్వర్తించే అవకాశాన్ని కల్పించాలని, సస్పెండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు సంపత్, అరుణ్, రమేష్, నరేష్, మౌనిక, మంజుల, శ్రీలక్ష్మి, పద్మావతి, స్వప్న, స్వర్ణలత, అమృతవర్షిణి, రమణారెడ్డి, రాజేశ్వర్‌రావ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గా నూతనంగా నియామకమైన రమేష్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.వెంట డిఈ రామారావు,తదితరులు ఉన్నారు.

## జిల్లా కేంద్ర లైబ్రరీని సందర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల లైబ్రరీ సందర్శించిన ఎమ్మెల్యేకి నిరుద్యోగ యువత సుదూర ప్రాంతాల నుండి వచ్చే నిరుద్యోగులకు ఇబ్బందిగా ఉందని,మధ్యాహ్నం భోజనం కల్పించాలని కోరగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం కల్పించి,గురువారం లైబ్రరీని సందర్శించి నిరుద్యోగ యువతతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపి,చిత్రపటాన్ని బహుకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ లైబ్రరీలో విద్యార్థుల అవసరార్థం పోటీ పరీక్షల పుస్తకాలు ఏర్పాటు చేస్తామని లైబ్రరీలో అదనంగా రీడింగ్ రూంకు సైతం నిధులు మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు.రాయికల్ పట్టణంలో సైతం లైబ్రరీని ఏర్పాటుచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

### - మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను జమ్మికుంట రజక సంఘం ఆధ్వర్యంలో, అదే విధంగా మండలంలోని మడిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, రజక సంఘం అధ్యక్షుడు సదానందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ భారత దేశం మోడీతోనే సాధ్యం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 220 వ బూతులో ఇంటింటా సభ్యత్వ నమోదు కొరకై గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యదర్శి జిల్లా ప్రబారి పల్లె గంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ డాక్టర్ రఘు అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర సభ్యులు వార్డు ఇన్చార్జి దొనికల నవీన్ బిజెపి సీనియర్ నాయకుడు చింతల శ్రీకర్ నాయకురాలు తదితరులు పాలొన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 214 బూత్ అద్యక్షుడు బీజేవైఎం పట్టణ కార్యదర్శి కలికోట శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బూత్ అద్యక్షులు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ శంభోజి వివేక్ పట్టణ కార్యదర్శి భీమనాతి విజయ్ గుండవెని శేఖర్ రమేష్ యాదవ్ తిరుమల్ మరియు వాలంటీర్స్ తో సభ్యత్వాలను నమోదు చేయడం జరిగింది.

## కదిలిన రామదండు

నెక్కొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

రెడ్లవాడ క్వారీలో బ్లాస్టింగుల సాక్షిగా ధ్వంసమైపోతున్న రాముని గుట్టను శుక్రవారం జిల్లా స్థాయి బిజెపి నాయకుల బృందం పరిశీలించనుంది. 'రామునిపై రాళ్ళ వర్షం' శీర్షికను రామునికి జరుగుతున్న అపచారంపై వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనంపై బిజెపి జిల్లా నాయకత్వం స్పందించింది. ఈ వ్యవహారాన్ని ఇప్పటికే రాష్ట్ర నాయకత్వానికి తెలియజేసిన నాయకులు శుక్రవారం స్వయంగా గుట్టను పరిశీలించాలని నిర్ణయించారు. అనంతరం గ్రామస్తులతో చర్చించి రాముని గుట్టను కాపాడుకోవడానికై తగు కార్యచరణ ప్రకటించనున్నారు. అదలా ఉండగా క్వారీ వల్ల రాముని ఆనవాళ్లతో పాటు రాముడు కొలువై ఉన్న గుట్ట కూడా పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉండటంలో క్వారీ అనుమతుల రద్దుకై సమీప గ్రామాల ప్రజలు ఒక్కతాటిపైకి వస్తుండటం విశేషం.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా పరిధిలో విదులు నిర్వర్తిస్తున్న ఎంపిడిఓ,ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శిని సెప్పెండ్ చేయడాన్ని నీరసిస్తూ మండల పంచాయతీ కార్యదర్శుల సొసైటీ పక్షాన గురువారం స్దానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి విధులు నిర్వహించినట్లు అసంఘం మండల అద్యక్షులు రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తొలి భూపోరాట వీరనారి చాకలి ఐలమ్మ

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నాడు భూస్వాములను,పెత్తందారులను గడగడలాడించిన తొలి భూపొరాట వీరనారి,తెలంగాణ ఉద్యమకారిణి,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ,ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకుంటున్నందుకు ఎంతో అనందంగా ఉందని మాజీ జడ్పిటీపి ఎచ్ వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. న ఘనంగా నివాళులు అర్పించారు.

## కేయూ డిగ్రీ పరీక్ష రుసుము నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

నవంబరులోజరుగు కేయూ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్‌కు సంబంధించిన పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.తిరుమలదేవి గురువారం విడుదల చేశారు. అపరాధ రుసుము లేకుండా అక్టోబరు 5వ తేదీవరకు, అపరాధ రుసుము రూ.50తో అక్టోబరు 15వరకు చెల్లించవచ్చునని నోటిఫికేషన్‌లో తెలియచేశారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పేర్కొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపాల్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్, ఎఆర్.అశోక్‌బాబు, అధ్యాపకులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ పెన్షన్ స్కీంపై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

కేయూ సెనెట్‌హాల్‌లో బోధన బోధనేతర ఉద్యోగుల ప్రయోజనార్థం విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సంఘం సంయుక్తంగా నేషనల్ పెన్షన్ స్కీం పై అవగాహన కోసం ఏపీలోని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్య ఎన్.ఉదయభాస్కర్‌తో ఏర్పాటు చేసిన సమావేశం ఆలోచనల మేరకు విశ్వవిద్యాలయ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలులోఉన్న బోధనా బోధనేతర ఉద్యోగుల విన్నపం మేరకు ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యుటరీ పెన్షన్ నుంచినేషనల్ పెన్షన్ స్కీం మారడానికి దానికి సంబంధించిన విధి విధానాలు, లోగుపాట్లు అధ్యయనం చేయడానికి కామర్స్ విభాగ ఆచార్యులు ఆచార్య కె.రాజేందర్ చైర్మన్‌గా, సభ్యులుగా ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, డా.ఎం.ఇస్తారి, డా.బి.నాగరాజు, ఫైనాన్స్ ఆఫీసర్ తోటరాజయ్య, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము నేతృత్వంలోఒక కమిటీని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి వేశారు. కమిటీ వివిధ యూనివర్శిటీలలో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధివిధానాలు, లోటుపాట్లు మారడం వల్ల వచ్చే విత్తప్రయోజనాలు, ఉద్యోగ విరమణ సదుపాయాలు, పెన్షనర్ ఫ్యామిలీ పెన్షనర్ కుటుంబ సభ్యులకు వచ్చు ఆర్థిక ప్రయోజనాలు కూలంకుశంగా పరిశీలించి తన రిపోర్టును రిజిస్ట్రార్ మల్లారెడ్డికి నేడు ఆయన చాంబర్‌లో సమర్పించారు. కార్యక్రమంలో ఆచార్య కె.రాజేందర్, ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డా.ఎం.ఇస్తారి, బి.నాగరాజు, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, సూపరింటెండెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

గోవిందరావుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని, పసర అభ్యుదయ కాలనీ వాసులకు అవగాహన కల్పించామని గురువారం జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య అన్నారు. సకాలంలో సరియైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని అప్పయ్య అన్నారు. ప్రస్తుత వర్షాకాలం మధ్యలో ఉన్నప్పటికీ ఆరోగ్యశాఖ తరుపున కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తతే అవసరమని అవగాహన కల్పిస్తూ పసర గ్రామపంచాయతీలో ఆవరణంలో డాక్టర్ సుహాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిభిరాన్ని డిఎంహెచ్ఓ పరిశీలించడం జరిగింది. అప్పటివరకు 52 పేషెంట్లను పరీక్షించగా అందులో ఐదుగురికి జ్వరాలతో బాధపడుతున్నట్లు నమోదు చేయడం జరిగింది. వారికి మలేరియా అర్డిటి డెంగ్యూ అర్డిటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. తర్వాత అభ్యుదయ కాలనీలో గల రెండు వీధులలో ఇంటింటికి వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటి ఆవరణలో నీటితో నిల్వ ఉన్న పాత్రలలో లార్వా గురించి ఆరా తీసి చూసిన 15 ఇళ్లల్లో 10 ఇళ్లల్లో లార్వా ఉండడం గమనించి కుటుంబ యజమానులకు అవగాహన కల్పించి దోమలు పెరగడానికి గల కారణం మన ఇంటి ఆవరణలో ఉంచే గోలల్లో తొట్లల్లో డ్రమ్ములలో వాడిపడేసిన టైర్లలో ప్లాస్టిక్ గ్లాసులలో పెరుగుతాయని కాబట్టి ప్రతి మూడు నుండి నాలుగు రోజులు లార్వాను గమనించి నీటిని పడబోయాలల్సిందిగా కాలిని ప్రజలను ఉద్దేశించి డిఎంఎన్‌హెచ్ఓ మాట్లాడుతూ వర్షాకాలంలో చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉందని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇంటి ఆవరణంలో మురుగు కాలవలలో నీరు నిలవకుండా చూసుకోవాలన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ఐలమ్మ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధుశ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధు మాట్లాడుతూ ఐలమ్మ అణగారినవర్గాల కోసం వెట్టిచాకిరి విముక్తికోసం నిజాం నిరంకుశ పాలనకు, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.కె.భాగ్యలక్ష్మి, డా.జోత్స్న, డా.ఎ.రవీందర్, డా.కుమారస్వామి, డా.రామ్మోహన్, అన్నపూర్ణ, డా.సుజాత, డా.సంధ్య, డా.కవిత, డా.విజయ, డా.గుగులోతు కవిత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### - నిత్య పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ..:

నిత్యపోరాట స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బిసి సెల్ ప్రాంగణంలో సెల్ సంచాలకులు ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతిసభకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరంబోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.బి.రమ, డా.ఎన్.సుదర్శన్, కె.అనితారెడ్డి, టి.యాదగిరిరావు, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య మహ్మద్ ముస్తాఫా, డా.బి.రాధిక రాణి, డా.కె.బిక్షాలు తోపాటు పరిశోధకులు, విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## దసరా కనుకగా ఇందిరమ్మ ఇండ్లు

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల నేరవేరనుంది.తెలంగాణ రాష్ట్రంలో గత డిసెంబర్‌లో ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఒక్కో లబ్దిదారునికి 5లక్షల రూపాయలు కేటాయిస్తామని నివాస స్థలం లేని నిరుపేదలకు సైతం ఈ ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ విధితమే.దసరా కనుకగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తుంది.లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమీటీలను నియామించాలని పారదర్శంగా లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను ఇందిరమ్మ కమిటీలకు అప్పజేప్పలని త్వరలోనే కమిటీల ఎంపిక మార్గదర్శకాలను జారీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లోఉన్న కొత్తరేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తామని ప్రతి రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.అభయహస్తం పేరిట 6గ్యారంటీలను అమలు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని మంత్రులకు,ఎమ్మెల్యేలకు ఇటీవలనే సీఎం రేవంత్ రెడ్డి దిశనిర్ధేశం చేశారు.6 గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా పథకం కింద అన్నదాతలకు పంట పెట్టుబడి సహాయంగా ఎకరాకి 15వేల రూపాయల చొప్పున ఇచ్చేందుకు సర్కార్ సిద్దమవుతుంది.పంట పండించే భూములకే ఈ పథకం వర్తింపజేయాలని 10 ఎకరాల లోపు ఉన్న రైతాంగానికి పంట సహాయం అందించాలని ఇటీవలనే మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి.రాష్ట్రంలో రైతు రుణమాఫీ పథకంలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన తెలంగాణ సర్కార్ రైతులకు పూర్తి రుణమాఫీ జరగాలని అందుకు నాలుగో విడతలో రుణమాఫీ కానీ రైతులకు మాఫీ చేయనున్నట్లు మంత్రులు పదేపదే చెబుతున్నప్పటికీ అన్నదాతల్లో మాత్రం అయోమయం నెలకొంది.ఏది ఏమైనా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది.

## తొలి భూపోరాట వీరనారి చాకలి ఐలమ్మ

నెల్లికుదురు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

నాడు భూస్వాములను,పెత్తందారులను గడగడలాడించిన తొలి భూపొరాట వీరనారి,తెలంగాణ ఉద్యమకారిణి,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ,ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకుంటున్నందుకు ఎంతో అనందంగా ఉందని మాజీ జడ్పిటీపి ఎచ్ వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాటి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ,సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందన్నారు